



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## పది కుటుంబాలకు మార్గదర్శిగా ఉంటా

- మంత్రి సంధ్యారాణి ప్రకటన

7

## ఈ నెల 15న జీడిపల్లికి
# హంద్రీనీవా జలాలు



రాయలసీమ కలలు సాకారం చేసేలా హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసిన ప్రభుత్వం ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు మూహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 15న జీడిపల్లి రిజర్వాయర్‌కు పూర్తి సామర్థ్యం మేరకు 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. జలవనరుల శాఖపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఫేజ్-2 కాలువ ద్వారా పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు జూలై 31న నీటిని విడుదల చేయాలని సూచించారు. అత్యుత్తమ స్థాయిలో నీటి నిర్వహణ చేపట్టి ప్రతి నీటిచుక్కనూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

- మెయిన్ కెనాల్ ద్వారా విడుదలకు నిర్ణయం
- ఫేజ్ 2 పూర్తి చేసి జూలై 31నాటికి పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా నీళ్లు
- లక్ష్యాల మేరకు కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలి
- గాలేరు నగరి ద్వారా కడపకు నీళ్లిచ్చేందుకు పనులు ప్రారంభించండి
- పోలవరం ఎడమ కాల్వ పనులు నెలాఖరుకు పూర్తి
- 2026 జూన్‌కు వెలిగొండను పూర్తిచేసి నీళ్లివ్వాలి
- ప్రాధాన్యతా క్రమంలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు
- అత్యుత్తమ నీటి నిర్వహణ ద్వారా ప్రతి చుక్కా సద్వినియోగం
- నీటి లభ్యత -అవసరాలను లెక్కించి వాటర్ ఆడిట్
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

2




## భూసమీకరణకు ఓకే

- ❑ రాజధానిలో 20,494 ఎకరాల సేకరణకు గ్రీన్ సిగ్నల్
- ❑ సీఎం అధ్యక్షతన 50వ సీఆర్‌డీఏ అథారిటీలో నిర్ణయాలు
- ❑ 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం
- ❑ రాజధాని నిర్మాణానికి ఇసుక డీ సిల్టేషన్‌కు అనుమతి
- ❑ హై డెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కూ ఆమోదం
- ❑ అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు

3

*రాజధాని అమరావతిలో 20,494 ఎకరాల అదనపు భూ సమీకరణకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలోని మందడం, రాయపూడి, పిచుకలపాలెంలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. రాజధాని పనులకు అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతి ఇచ్చారు. రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను కూడా ఆమోదించింది. రాజధాని అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.*

క్యాన్సర్‌తో బాధపడుతున్న కార్యకర్తకు

## సీఎం చంద్రబాబు ఫోన్‌లో పరామర్శ

ఆకుల కృష్ణ కోరిక మేరకు
వీడియో కాల్‌లో మాట్లాడిన సీఎం

2

## ఆ చిన్నారుల కలల సాకారానికి చేయూత

- నెల్లూరు బాలల చదువుకు అండగా ఉంటాం
- మంత్రి లోకేష్ భరోసా

3





కార్పొరేటు కంటే నీటు..

## సర్కారీ బడుల పిల్లల సోకు

- ◆ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రతో పాఠశాలల్లో కొత్త కళ
- ◆ మూడంచెల తనిఖీతో నాణ్యమైన కిట్లు
- ◆ ఆకర్షణీయమైన కిట్లతో పిల్లల్లో అందం, ఆనందం
- ◆ యూనిఫాం, బెల్టు, షూ, సాక్సులు, పుస్తకాలు, డిక్షనరీల పంపిణీ పూర్తి
- ◆ విద్యా సంవత్సరం ఆరంభానికే విద్యార్థులకు అందజేత
- ◆ పారదర్శకమైన టెండర్లతో రూ.63.80 కోట్లు మిగులు
- ◆ పిల్లలు, టీచర్లకు స్ఫూర్తి నింపేలా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు

4

## ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, భరోసా

- పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటన
- డోనేకల్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి

6

## పచ్చని పల్లెల్లో నెత్తుటేరుల పాపం జగన్ రెడ్డిదే

- ఐదేళ్లు అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెబుతున్నారు
- త్వరలోనే వైసీపీ ఖాళీ అవటం ఖాయం
- నిరాశ, నిస్పృహతో దిక్కుతోచక తప్పుడు ప్రచారం
- బియ్యం దొంగతో ప్రభుత్వంపై బురద జల్లిస్తున్నారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

5

## వైసీపీ సిండికేట్‌తోనే మామిడి రైతులకు ఇబ్బందులు

- తక్కువ ధరకు పల్ప్ ఫ్యాక్టరీల కొనుగోలు
- అదనపు ధర చెల్లిస్తూ ఆదుకుంటున్న ప్రభుత్వం
- ధరలపై దుష్ప్రచారంతో వైసీపీ రాద్ధాంతం
- పాదిలి తరహాలో అల్లర్లకే చిత్తూరు జిల్లాకు జగన్
- ఏపీఎంఎస్ఐడీసీ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజం

6

# జీడిపల్లికి హంద్రీనీవా జలాలు

- ఈనెల 15న మెయిన్ కెనాల్ ద్వారా విడుదలకు నిర్ణయం
- ఫేజ్ 2 పూర్తి చేసి జూలై 31నాటికి పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా నీళ్లు
- లక్ష్యాల మేరకు కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలి
- గాలేరు నగరి ద్వారా కడపకు నీళ్లిచ్చేందుకు పనులు ప్రారంభించండి
- పోలవరం ఎడమ కాల్వ పనులు నెలాఖరుకు పూర్తి
- 2026 జూన్‌కు వెలిగొండను పూర్తిచేసి నీళ్లివ్వాలి
- ప్రాధాన్యతా క్రమంలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు
- అత్యుత్తమ నీటి నిర్వహణ ద్వారా ప్రతి చుక్కా సద్వినియోగం
- నీటి లభ్యత -అవసరాలను లెక్కించి వాటర్ ఆడిట్
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమకు సాగునీరు ఇచ్చేందుకు ఏడాది కాలంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులకు ప్రభుత్వం రూ.3,890 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టింది. ఈ పనులపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పురోగతిని తెలుసుకుంటున్నారు. ఈ నెల 15నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-1 పనులు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం మేరకు 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. దీని కోసం రెండు మూడు రోజుల ముందు పనులు పూర్తి చేసి జూలై 15న నీటిని విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. జీడిపల్లి నుంచి గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లను ఈ నీటితో నింపాలని చెప్పారు. అలాగే ఫేజ్-2 కాలువ ద్వారా పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు జూలై 31న నీటిని విడుదల చేయాలని సూచించారు. కాలువల విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేయడం ద్వారా తొలిసారి సీమలోని వివిధ ప్రాంతాలకు సాగునీరు అందనుంది. జూలై 15న జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు విడుదల చేసి అక్కడనుంచి 15 రోజులపాటు పెన్నా ఆహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా విడుదలయ్యే 3,850 క్యూసెక్కుల నీటిని వినియోగించి రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లు, చెరువులను నింపాలని సీఎం అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జలవనరుల శాఖపై సమీక్ష చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు, నీటి నిర్వహణకు చేపడుతున్న చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు.

### అత్యుత్తమ నీటి నిర్వహణతో ప్రతి చుక్కా సద్వినియోగం

రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయిలో నీటి నిర్వహణ చేపట్టి ప్రతి నీటిచుక్కనూ సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికోసం పూర్తిస్థాయి ప్రణాళికతో ప్రభుత్వ శాఖలు, అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపుపై మరింత శ్రద్ధ తీసుకోవాలని, ఈ అంశంలో ఇరిగేషన్ శాఖతోపాటు పంచాయతీ రాజ్ శాఖను కూడా భాగస్వామిని చేయాలని సీఎం సూచించారు.

### ఆశాజనకంగా నీటి ప్రవాహాలు

జలవనరుల శాఖపై సమీక్ష సందర్భంగా అధికారులు రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి లభ్యత, ప్రవాహాలపై సీఎంకు వివరించారు. ఒక్క కడప జిల్లా మినహా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతమే ఉందని.. రానున్న రోజుల్లో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన రిజర్వాయర్లలో ప్రస్తుతం 419 టీఎంసీ మేర నీటి నిల్వలున్నాయని... గత ఏడాది ఇదే సమయంలో కేవలం 182 టీఎంసీ నీరు మాత్రమే ఉందని అధికారులు వివరించారు. గతంలో కంటే ఈ ఏడాది 236 టీఎంసీ నీరు అదనంగా అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. రానున్న రోజుల్లో కురిసే వర్షాల కారణంగా సమృద్ధిగా అన్ని ప్రాజెక్టుల్లోకి నీరు వచ్చి చేరుతుందని... సమగ్ర నిర్వహణ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీఎం అన్నారు. వచ్చే ప్రవాహాలను హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు ద్వారా సీమలో ప్రతి ప్రాంతానికీ తరలించి అన్ని రిజర్వాయర్లు నింపాలని సీఎం అన్నారు. పెన్నా బేసిన్‌లో సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వకు ఎక్కువ అవకాశం ఉందని... ప్రస్తుతం ఆ ఆయకట్టు రైతులకు అవసరమైన సాగునీరు ఇచ్చి, అనంతరం ప్రాజెక్టులను నింపాలన్నారు. అదేవిధంగా కడపకు నీళ్లు ఇచ్చే గాలేరు నగరి కెనాల్ పనులను కూడా త్వరలోనే



ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. హంద్రీనీవా ఫేజ్ 2 కాలువ ద్వారా చిత్తూరు జిల్లాలోని చివరి ప్రాంతాలకూ నీరు ఇచ్చేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిచాలని సీఎం ఆదేశించారు.

### ఈ నెలాఖరుకు పోలవరం ఎడమ కాలువ... 2026 జూన్‌కు వెలిగొండ

ప్రకాశం జిల్లాకు కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పనులను 2026 జూన్‌నాటికి పూర్తి చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. దీనికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అలాగే పోలవరం ఎడమ కాలువ పనులు వేగంపెంచి జూలై 31కి పూర్తి చేయాలన్నారు. అనకాపల్లికి వరకు నీరు తీసుకువెళ్లేందుకు అవసరమైన 7 ప్యాకేజీలు పూర్తి చేయాలని... ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని సీఎం స్పష్టం చేశారు.

### ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై చర్చ

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పట్టాలెక్కించి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. తారకరామ తీర్థ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేయాలని, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాలన్నారు. వంశధార-నాగావళి అనుసంధానంలో పెండింగ్ పనులను పూర్తిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని వీటికి అనుసంధానించేలా ప్రణాళిక అమలు చేయాలన్నారు.

### వాటర్ ఆడిటింగ్

రాష్ట్రంలో కురిసే వర్షపాతం, నదుల నుంచి వచ్చే ఇన్ ఫ్లోస్, భూగర్భ జలాలు, సాగు, తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని లెక్కించి పక్కాగా వాటర్ ఆడిటింగ్ చేయాలని సీఎం సూచించారు. వాసార్ ల్యాబ్స్ ద్వారా నీటి ఆడిటింగ్ చేపట్టి... సమర్థ నీటి వినియోగం కోసం అవసరమైన ప్రణాళిక అమలు చేయాలన్నారు. పని చేయకుండా ఉన్న ఫిజియోమీటర్లు, వాటర్ లెవల్ తెలిపే సెన్సార్ సిస్టం, రెయిన్ గేజ్ స్టేషన్స్‌ను అందుబాటులోకి తేవాలన్నారు. దీనికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం అంగీకారం తెలిపారు. భూగర్భ జల మట్టాలను కనిష్టం 3 మీటర్లు, గరిష్టం 8 మీటర్లు లక్ష్యాన్ని సాధించేలా జలవనరుల శాఖ పని చేయాలని సీఎం అన్నారు. చీఫ్ ఇంజనీర్‌లు ప్రాజెక్టులు మాత్రమే తమ పరిధి అనుకోకుండా... ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపులో కూడా భాగస్వాములు కావాలని సీఎం అన్నారు. పూడిక తీత, చెరువులు నింపడం, చెక్ డ్యాంల నిర్మాణం వంటి చర్యల ద్వారా భూగర్భ జలాలపెంపు లక్ష్యాన్ని సాధించాలని సిఎం సూచించారు. నీటి నిర్వహణను సక్రమంగా చేస్తే కరవు అనే పరిస్థితి ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న కార్యకర్తకు
# సీఎం చంద్రబాబు ఫోన్‌లో పరామర్శ

**ఆకుల కృష్ణ కోరిక మేరకు వీడియో కాల్‌లో మాట్లాడిన సీఎం**



అమరావతి (చైతన్య రథం): క్యాన్సర్‌తో బాధపడుతోన్న పార్టీ కార్యకర్త అభిమతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆకుల కృష్ణతో చంద్రబాబు వీడియో కాల్ చేసి మాట్లాడారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ మొదటినుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం. అయితే ఆయన ఇటీవల క్యాన్సర్ వ్యాధికి గురై బాధపడుతున్నారు. తన ఆరోగ్యం క్షీణిస్తుండడంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని ఆయన కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు శనివారం స్వయంగా ఆకుల కృష్ణకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని.. అన్ని విధాలా తాను అండగా ఉంటానని కృష్ణకు, ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న కారణంగా సరిగా మాట్లాడలేని స్థితిలో ఉన్న కృష్ణ.. స్వయంగా చంద్రబాబు ఫోన్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఇప్పుడు ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.

# భూసమీకరణకు ఓకే

- రాజధానిలో 20,494 ఎకరాల సేకరణకు గ్రీన్ సిగ్నల్
- సీఎం అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీలో నిర్ణయాలు
- 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం
- రాజధాని నిర్మాణానికి ఇసుక డీ సిల్టేషన్‌కు అనుమతి
- హై డెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కూ ఆమోదం
- అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. మొత్తం ఏడు అంశా లకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియ చేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక మంత్రి పి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థికశాఖ,సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాలమేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూసమీకరణ చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయ పాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారి టీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతి పదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.




## రాజధాని పనులకు కృష్ణా నదినుంచే ఇసుక

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీ సిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్లపాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీ సిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్లమేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.

## రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌బీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

## అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు

రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈమేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆ చిన్నారుల కలల సాకారానికి చేయూత

- నెల్లూరు బాలల చదువుకు అండగా ఉంటాం
- మంత్రి లోకేష్ భరోసా

అమరావతి(చైతన్యరథం): మాకు చదువు చెప్పించండి సారూ అంటూ నెల్లూరులో భిక్షాటనచేసే ఇద్దరు బాలురు.. అధికారులను బతిమాలిన సంఘటనపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. వారి చదువుకు అన్నివిధాల సాయం చేసి అండగా నిలుస్తామని ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## నాట్స్ సంబరాల్లో సందడి చేయనున్న నటసింహం

- అమెరికాలో నందమూరి బాలయ్యకు ఘనస్వాగతం పలికిన మన్నవ మోహనకృష్ణ



ఫ్లోరిడా (చైతన్యరథం): నాట్స్ సంబరాల్లో పాల్గొనేందుకు అమెరికా దేశంలోని టంపా విమానాశ్రయానికి నటసింహ నందమూరి బాలకృష్ణ చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలయ్యకు నాట్స్ మాజీ అధ్యకుడు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆహ్వానం పలికారు.అమెరికాలో ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపాలో జరుగుతున్న నాట్స్ సంబరాలు తెలుగు సొసైటీ మహాసభలు జులై 4, 5, 6 తేదీలలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నామని, నాట్స్ సంబరాలకు అమెరికాకి విచ్చేసిన పద్మభూషణ్, నటసింహ నందమూరి బాలకృష్ణని అమెరికా దేశంలోని టాంపా విమానాశ్రయంలో బాలకృష్ణకి ఘన స్వాగతం పలకడం జరిగిందన్నారు. మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ ప్రదర్శనలు మరియు లలిత కళా ప్రదర్శనలతో, నోరురించే అచ్చ తెలుగు వంటకాలతో,ఆటపాటలతో కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సభలకు ఎందరో ప్రముఖులు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు రాకతో తెలుగు సభలు అంబరాన్ని అంటుతున్నాయి. అమెరికాలో తెలుగువాడి ఖ్యాతి ఈ సభలతో ప్రపంచానికి తెలుస్తుందని మన్నవ మోహనకృష్ణ అన్నారు.

చైతన్యరథం

# కార్పొరేటు కంటే నీటు..

# సర్కారీ బడుల పిల్లల సోకు

- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రతో పాఠశాలల్లో కొత్త కళ
- మూడంచెల తనిఖీతో నాణ్యమైన కిట్లు
- ఆకర్షణీయమైన కిట్లతో పిల్లల్లో అందం, ఆనందం
- యూనిఫాం, బెల్టు, షూ, సాక్సులు, పుస్తకాలు, డిక్షనరీల పంపిణీ పూర్తి
- విద్యా సంవత్సరం ఆరంభానికే విద్యార్థులకు అందజేత
- పారదర్శకమైన టెండర్లతో రూ.63.80 కోట్లు మిగులు
- పిల్లలు, టీచర్లకు స్ఫూర్తి నింపేలా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు

అమరావతి (చైతన్యరథం): ఏపీ విద్యా వ్యవస్థ దేశా నికే ఆదర్శంగా, దిక్సూచిగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. కార్పొరేటు పాఠశాలల కంటే ప్రభుత్వ విద్య ఎందులోనూ తీసి పోదు.. ఆ మాట కొస్తే పై స్థాయిలోనే ఉంటుందని నిరూపించేందుకు మంత్రి చేపట్టిన చర్యలతో ప్రభుత్వ పాఠశాలలు సరికొత్త కళ సంతరించుకున్నాయి. నాణ్య మైన, ఆకర్షణీయమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లతో విద్యార్థులు కార్పొరేటు స్కూళ్ల విద్యార్థుల కంటే నీటుగా కనిపిస్తున్నారు.

సవాలక్ష సవాళ్లతో కూడినవిద్యాశాఖను ఛాలెంజ్ గా తీసుకున్న నారా లోకేష్ విద్యాశాఖలో ఒక్కో సమస్యా పరిష్కరించుకుంటూ వస్తున్నారు.. సంస్క రణలు అమలు చేస్తూ సత్ఫలితాలు రాబడుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు తెరిచేసరికి విద్యా ర్థులకు ఇవ్వాల్సిన పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు వంటివి అందివ్వాలనేది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం. ఈ పథకానికి పేరు కూడా స్ఫూర్తిగా ఉండాలని గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థి మిత్ర అని నామకరణం చేశారు. నాణ్యమైన, ఆకర్షణీయ మైన, ఏ విధమైన రాజకీయ భావజాలాలకు సంబం ధంలేని రంగులతో ఇవన్నీ రూపొందించారు. ప్రణాళిక ప్రకారం స్కూళ్లకు చేర్చారు. విద్యా సంవత్సరం ఆరంభం తొలి రోజు నుంచే పంపిణీ ఆరంభించి పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసిన 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్‌తో విద్యార్థులు చిరునవ్వుతో పాఠశాలలకు హాజరవుతున్నారు.

## కిట్‌లో ఏముంటాయి?

2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా ఒకటి నుండి 10 వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి ఇచ్చే 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' స్టూడెంట్ కిట్ లో మూడు జతల యూనిఫాం క్లాత్,పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్,నోటు పుస్తకాలు,ఒక జత బూట్లు,2 జతల సాక్సులు, బెల్టు, బ్యాగు, ఆక్స్ ఫర్డ్, పిక్టోరియల్ డిక్షనరీ ఉంటాయి. రాజకీయరంగులు,పార్టీ చిహ్నాలు, బొమ్మలు లేకుండా అందరూ మెచ్చేలా కిట్ ఉంది.

ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్మీడియేట్ చదివే విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందజేయడంతో ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.




## ఒక్కో కిట్ విలువప రూ. 2279

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2025-26 విద్యాసంవత్సరానికి గానూ 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ప్రభుత్వం రూ.953.71 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో కేంద్రం రూ.175.03 కోట్లు, రాష్ట్రం రూ.778. 68 కోట్లు భరిస్తాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు, బెల్ట్, బూట్లు, బ్యాగ్, డిక్షనరీ, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, మూడు జతల యూనిఫామ్స్ అందిస్తారు. ఒక్కో విద్యార్థికి అన్ని వస్తువులతో కూడిన కిట్ ఇవ్వడానికి రూ. 2279 వ్యయం కానున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది. ఇవి కాకుండా యూనిఫాం కుట్టుకూలి కింద 1-8 తరగతులకు రూ.120. 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు.

## ఆకర్షణీయమైన యూనిఫాం క్లాత్

సరికొత్త రంగులతో యూనిఫాం క్లాత్ ఆలీవ్ గ్రీన్ ఫ్యాంట్ / గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా క్లాత్ అందించారు. గతంలో ప్రింటెడ్ షర్టింగ్ యూనిఫాం క్లాత్ అందజేసేవారు. ఈ ఏడాది క్లాత్ నాణ్యత పెంచుతూ డైడ్ ఓవెన్ క్లాత్ అందజేశారు. దీనివల్ల క్లాత్ రెండు వైపులా ఒకేలా కనిపిస్తూ విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

## మైనర్ మీడియంలోనూ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2025-26 విద్యా సంవత్సరానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ పథకం కింద ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలతో పాటు మైనర్ మీడియం డిక్షనరీలను కూడా పంపిణీ చేయనుంది. గతంలో ఆరో తరగతి చదువుతున్న మైనర్ మీడియం విద్యార్థులకు కూడా ఇంగ్లీష్ - ఇంగ్లీష్ - తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు మాత్రమే అందజేసేవారు. ఈ ఏడాది మైనర్ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు, అదే విధంగా ప్రథమ భాష మైనర్ మీడియం ఉన్న ఆరో తరగతి విద్యార్థులకు (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తమిళ్, ఇంగ్లీష్-ఇంగ్లీష్-ఒడియా, ఇంగ్లీష్-ఇంగ్లీష్-ఉర్దూ) ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను పంపిణీ చేయనున్నారు.

## పిక్టోరియల్ డిక్షనరీ

ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థులకు పదాలు అర్థమయ్యేలాదానికి సంబంధించిన బొమ్మలతో ఆకర్ష ణీయంగా పిక్టోరియల్ డిక్షనరీలు అందజేయనున్నారు.

## పారదర్శక టెండర్లు..
## ప్రభుత్వానికి రూ.63.80 కోట్లు ఆదా

గత ప్రభుత్వంలో విద్యాకానుక కింద సరఫరా చేసిన సామగ్రితో పోల్చితే ప్రస్తుత టెండర్లలో ప్రభుత్వానికి మొత్తంగా రూ.63.80 కోట్లు ఆదా అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం రూ. 676.15కోట్లకు (ఈసీవీ) టెండర్లు పిలవగా సరఫరాదారులు రూ. 612.35 కోట్లకు కోట్ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఏపీ ఇ - ప్రొక్యూర్మెంట్ ద్వారా పారదర్శకంగా టెండర్ల నిర్వహణ ద్వారా ప్రభుత్వానికి రూ.63.80కోట్లు ఆదా అయ్యాయి.

## క్యూసీఐ (క్వాలిటీ కౌన్సిల్ఆఫ్ ఇండియా) ద్వారా మూడంచెల నాణ్యతా తనిఖీలు

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ లోని ప్రతి వస్తువు నాణ్యత విషయంలో ఎక్కడా ప్రభుత్వం రాజీ పడటం లేదు.దీనికోసం ఆంధ్రప్రదేశ్‌లో'క్వాలిటీకౌన్సిల్ ఆఫ్ ఇండియా'తో తొలిసారిగా నాణ్యతపరిశీలన కోసం ఒప్పందం చేసుకుని, ప్రతి వస్తువు మూడంచెల తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు.

## మూడంచెల తనిఖీ విధానం ఇదీ...

**ఫేజ్ 1:** సరఫదారు కొనుగోలు చేసిన ముడి సరుకు తనిఖీ
**ఫేజ్ 2:** ఉత్పత్తి దశ (ప్రొడక్షన్)లో వస్తువులు తనిఖీ
**ఫేజ్ 3:** పూర్తి స్థాయిలో తయారై, రవాణాకు సిద్ధంగా ఉన్న వస్తువుల తనిఖీ.

## క్వాలిటీ వాల్ ఏర్పాటు

విద్యార్థులకు సరఫరా చేసిన కిట్‌లో వస్తువులు 'క్వాలిటీ వాల్'లో ప్రదర్శించారు. దీని ద్వారా నాణ్యతా ప్రమాణాలను లబ్ధిదారులు (పిల్లలు.. వారి తల్లిదండ్రులు)కు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి మండల స్టాక్ పాయింటులో 'క్వాలిటీ వాల్' ఏర్పాటు చేశారు. కిట్లలో వస్తువులను ప్రదర్శించారు.

స్కూల్స్ నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విద్యార్థి మిత్ర కిట్ల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. బ్యాగులు చాలా నాణ్యంగా ఉన్నాయని విద్యార్థులు చెబుతున్నారు.

పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్‌పై సంబంధిత సబ్జెక్ట్ రిలేటెడ్ బొమ్మలు ఉండడం వల్ల విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని టీచర్లు అంటున్నారు.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు అవినీతిని అరికట్టి, నాణ్యమైన, ఆకర్షణీయ మైన, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను అందజేయడం పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సంతోషంగా ఉన్నారు



చైతన్యరథం

# పచ్చని పల్లెల్లో

# నెత్తుటేరుల పాపం జగన్ రెడ్డిదే

- ఐదేళ్లు అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెబుతున్నారు
- త్వరలోనే వైసీపీ ఖాళీ అవటం ఖాయం
- నిరాశ, నిస్పృహతో దిక్కుతోచక తప్పుడు ప్రచారం
- బియ్యం దొంగతో ప్రభుత్వంపై బురద జల్లిస్తున్నారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



అమరావతి (చైతన్యరథం): అధికారం కోల్పోయిన వైసీపీ నాయకులు దిక్కుతోచని స్థితిలో తప్పుడు ఆరోపణలు, విషప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. అరాచకాలు, విధ్వంసాలు, కక్ష సాధింపులతో ప్రజలను పీడించుకుతిన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు జిల్లాలో పెద్ద ఎత్తున దాడులు చేయించి, టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించారు. దీనివల్ల అనేక మంది గ్రామాలు వదిలి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. గతంలో టీడీపీ నాయకులు అచ్చెన్నాయుడు దగ్గర నుంచి, నన్ను, మా నాయకుడు చంద్రబాబునాయుడుని కూడా కక్ష సాధింపుతో జైలుకు పంపించింది వాస్తవం కాదా? పచ్చని పల్లెల్లో నెత్తుటేరులు పారించిన పాపం వైసీపీదే. జగన్ ఫ్యాక్షన్ సంస్కృతితో గ్రామాల్లో కత్తులు తిప్పి అరాచకాలు చేసింది వైసీపీ నాయకులే. మన్నవ గ్రామంలో నాగమల్లేశ్వరరావు అనే వైసీపీ నాయకుడు సర్పంచ్‌గా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడి, గ్రామాల్లో వ్యక్తిగత దాడులకు దిగి అక్రమ కేసులు పెట్టించాడు. బాబూరావు అనే వ్యక్తిపై దాడి చేస్తే దాదాపు నెల రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. గతంలో వైసీపీ నేతల దౌర్జన్యాలకు భయపడి ఊరు వదిలి వెళ్లిపోయిన వారు టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వస్తున్నారు. వారిని వైసీపీ నేతలు రెచ్చగొడుతూ వ్యక్తిగత కక్షలకు పార్టీ రంగులు పులుముతున్నారు. విజయవాడలో టీడీపీ నాయకుడు చెన్నుపాటి గాంధీ కన్ను పొగొట్టింది వైసీపీ ప్రభుత్వమే. దళిత సీఐ ఆనందరావును బ్లాక్ మెయిల్ చేసి బెదిరించడంతో ఆయన తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వైసీపీ నాయకుడు పెద్దారెడ్డి చెప్పిన పనులు చేయలేదని వేధిస్తే గుర్రయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే బీసీ బాలుడు అమర్‌నాథ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టింది వైసీపీ నాయకులే. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి దాదాపు 80 మంది తెలుగుదేశం నాయకులను పెట్టన పెట్టుకుంది వైసీపీ దుర్మార్గ ప్రభుత్వమే అని మంత్రి రవీంద్ర విమర్శించారు.

### జగన్ హయాంలో దళితులపై దమనకాండ

జగన్మోహన్ రెడ్డి ఇంటి సమీపంలో ఒక దళిత బిడ్డపై అత్యాచారం జరిగినా పట్టించుకోలేదు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేస్తే అతన్ని తీసుకొచ్చి ఊరేగించారు, పోలీస్ స్టేషన్లలో కేకులు కట్ చేయించారు. కరోనా సమయంలో ఒక మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను హింసించి, వేధించి ఆయన ప్రాణాలు పోయేలా చేశారు. ఇసుక దందాను ప్రశ్నించిన దళిత యువకుడిపై దాడులు చేసి శిరోముండనం చేసింది కూడా వైసీపీ నేతలే. మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరిపింది వైసీపీ నేతలే. పులివెందులలో దళిత మహిలపై అత్యాచారం చేసి హత్య చేస్తే, పరామర్శకు టీడీపీ మహిళా నాయకురాలు అనిత వెళితే ఆమెపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టింది వాస్తవం కాదా అని మంత్రి రవీంద్ర ప్రశ్నించారు.

### కక్ష రాజకీయాలు జగన్‌కే చెల్లు

కక్షపూరితమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడులు చేసిన వారికి పదవుల ఇచ్చి నేరస్థులను ప్రోత్సహించింది జగన్ కాదా. చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు మంత్రి పదవితో ప్రమోషన్ ఇచ్చారు. బూతులు మాట్లాడిన వారికి రక్షణ కల్పించారు. పత్రికల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ జీవో తెచ్చింది కూడా వైసీపీనే. వైసీపీ ప్రభుత్వం హయాంలో అధికారులను వేధించి తప్పుడు పనులు చేయించారు. ఆ పాపాలకు అనేకమంది ఐఏఎస్ అధికారులు జైలుపాలయ్యారు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ మరిచిపోయి నేడు రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కరపత్రాల్లాంటి పత్రికల్లో అసత్య కథనాలు వండి వారుస్తున్నారు. వైసీపీ నాయకులు మీడియా సమావేశాలు పెట్టి ప్రజాస్వామ్యం గురించి, కక్షసాధింపుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. దోపిడీ దొంగలు వచ్చి ప్రెస్ మీట్లు పెడుతుంటే బాధగా అనిపిస్తోంది. పేదల బియ్యం కొట్టేసినవాడు, దొంగపట్టాలు ఇచ్చినవాడు (పేర్ని నాని)థ కూడా మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్‌లో చనిపోతే, దానిని అడ్డం పెట్టుకుని మతాల మధ్య విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నించారు.

వైసీపీ పిల్ల సైకోలు చేసిన తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రెస్ మీట్లు పెట్టి నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ, అధికారులను వ్యక్తిగత స్వార్థానికి వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ముంబై నటి కాదంబరి జత్వానీ విషయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసు వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో ఆమె స్వయంగా చెప్పిన విషయాన్ని మంత్రి రవీంద్ర గుర్తుచేశారు.

### ప్రజల ఆకాంక్షల మేరకు ఏడాది పాలన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీల ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులు, వితంతువులకు రూ.4000 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వికలాంగులకు రూ.6000, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు రూ.10,000, పూర్తిగా మంచానికే పరిమితమైనవారికి రూ. 15000 పింఛన్ ఇస్తున్నాం. దాదాపు 2 కోట్ల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి పథకం అమలు చేశాం.

గతంలో జగన్ రెడ్డి అమ్మ ఒడి 42 లక్షల మందికి ఇస్తే, ఈ రోజు 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చాం. రోడ్లపై గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేశాం. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాం. త్వరలో అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఇవ్వనున్నాం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం. జగన్ ఐదేళ్లలో చేయలేని పనులు మేము చేస్తుంటే చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బురదజల్లే కార్యక్రమాలకు కొంతమంది పేటీఎం బ్యాచ్‌లను పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలే మీకు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. త్వరలో వైసీపీ మొత్తం ఖాళీ అయిపోవడం ఖాయం. నిరాశ, నిస్పృహలో కూరుకుపోయి రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా, సింగయ్యకు సంబంధించిన వీడియోలు వంటి విషయాలను కూడా వైసీపీ రాజకీయం చేస్తోంది. దొంగతనం చేసి డబ్బులు కట్టేస్తే.. దొర అయిపోతారా? అక్రమంగా ఇళ్ల పట్టాలు సృష్టించి ఎన్నికల్లో కొడుకును అందలం ఎక్కించడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులను (పేర్ని నాని) పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తారా? తప్పుడు ప్రచారాలు చేస్తే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టీకరణ
- ఆత్మకూరులో సుపరిపాలనలో తొలిఅడుగుకు విశేష స్పందన



ఆత్మకూరు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని విధాలా కుదేలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో తిరిగి గాడిన పెడుతున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంత్రికి ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మకూరు మున్సిపాలిటీ 22వ వార్డు వీవర్స్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మంత్రి వివరించారు. చేనేత కార్మికులతో ప్రత్యేకంగా మమేకమైన మంత్రి వారి వృత్తి నైపుణ్యాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి ఏడాది పూర్తి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. తమ ప్రభుత్వం తొలి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను, ఆ కుటుంబ సభ్యులు పొందిన లబ్ధిని ప్రతి ఇంటికి వివరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతోందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజల ఆస్తులు కాజేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాం. గత ముఖ్యమంత్రి ఫొటోలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలను అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నాం. ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తున్నాం. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమచేశాం. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 27,124 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు 13 వేల రూపాయల చొప్పున మొత్తం 35 కోట్ల 26 లక్షల 12 వేల రూపాయలు జమచేశాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేస్తాం. ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారు. పేదల సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, భరోసా

- పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటన
- డోనేకల్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి



అనంతపురం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వస్తోందని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్ మండలం డోనేకల్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. మంత్రికి పెద్ద ఎత్తున గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఆ కుటుంబం పొందిన లబ్ధి వివరాలను ఆప్యాయంగా అడిగి మంత్రి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పరిధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లెపల్లెలో ఇంటింటికి తిరుగులున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, వారిలో ఒక నమ్మకం వస్తోందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల్లో ఉన్న భయం, అశాంతి పోయి ఒక భరోసా, ప్రశాంతత వచ్చిందన్నారు. ప్రజలు నేరుగా వచ్చి మాకు సమస్యలు తెలిపే పరిస్థితి వచ్చిందన్నారు. డోనేకల్ గ్రామంలో తాగునీటి పైప్‌లైన్‌ను గత పాలకలు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి 15 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలన్నారు. సంక్షేమం అందిస్తూనే అభివృద్ధిపై తాము ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. సంక్షేమంలో గత ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి తేడాని గమనిస్తే.. గ్రామంలో గతంలో 220 మందికి అమ్మఒడి పడితే, తమ ప్రభుత్వంలో 430 మందికి తల్లికి వందనం పడుతోందని, సంక్షేమంలో రెట్టింపు ఇస్తున్నామన్నారు. పెన్షన్ గతంలో ఏడాదికి 250 పెంచితే తాము ఒకేసారి 1,000 రూపాయలు పెంచామన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ రోజు నిధులు విడుదల చేస్తుందో అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం కూడా విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈరోజు గ్రామాల్లో తిరుగుతుంటే చాలా సంతోషంగా ఉందని, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం చూపిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు స్వేచ్ఛ, ప్రశాంతత కల్పించే ప్రభుత్వం తమదన్నారు. ధాన్యం రైతులకు గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నేడు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. రైతులు నష్టపోరాదనే ఉద్దేశంలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బర్లీ పొగాకును ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోళ్లు దేశంలోనే తొలిసారన్నారు. మామిడి ధర పడిపోవడంతో రైతులకు వ్యాపారులు చెల్లించే ధరకు అదనంగా కొంత మొత్తం ప్రభుత్వం చెల్లిస్తూ గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. హంద్రీనీవాని 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, ఆ తర్వాత పిల్ల కాలువలు కూడా పూర్తి చేస్తామని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ సిండికేట్‌తోనే
# మామిడి రైతులకు ఇబ్బందులు

- తక్కువ ధరకు పల్ప్ ఫ్యాక్టరీల కొనుగోలు
- అదనపు ధర చెల్లిస్తూ ఆదుకుంటున్న ప్రభుత్వం
- ధరలపై దుష్ప్రచారంతో వైసీపీ రాద్ధాంతం
- పొదిలి తరహాలో అల్లర్లకే చిత్తూరు జిల్లాకు జగన్
- ఏపీఎస్ఏఎం వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజం




అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలు, వారి సానుభూతిపరుల యాజమాన్యంలోని పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా ఏర్పడి మామిడి రైతులను ఇబ్బంది పెడుతుంటే, పరిస్థితిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రికల్చరల్ మిషన్ (ఏపీఎస్ఏఎం) వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఓర్వలేక వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో రాష్ట్రం పూర్తిగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడిందని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులను రాజులుగా చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టి సంకల్పంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. గత నాలుగైదు నెలల్లో, పంటల సేకరణ తర్వాత ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మిర్చి, కోకో, పొగాకు, మామిడి రైతులకు ధరల సమస్యలు ఎదురైనప్పుడు మార్కెట్ జోక్యం ద్వారా ప్రభుత్వం అదనపు ధర చెల్లించిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుందని ఆయన వివరించారు. వాతావరణం అనుకూలించకపోవడం, దిగుబడులు తగ్గడం, మార్కెట్ ధరలు సరిగా లేకపోవడం వంటి సమస్యల నుండి రైతులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ నేతల వల్లే..

రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో వైసీపీ నాయకులు.. స్థానిక ఫ్యాక్టరీలతో ఉన్న సంబంధాలను ఉపయోగించి మామిడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఈ ఏడాది మామిడి ఉత్పత్తి 6.5 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. గత ఏడాది 2.5 లక్షల టన్నులతో పోలిస్తే దిగుబడి గణనీయంగా పెరిగిందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితుల్లో వైసీపీ నాయకులతో సంబంధం ఉన్న పీఎల్‌ఆర్ ఫుడ్స్, సీజీఆర్ ఫుడ్స్, టాసా, సన్నిధి వంటి కంపెనీలు రైతుల నుండి కిలో రూ.3కే మామిడిని కొనుగోలు చేస్తున్నాయని, ఇది ప్రభుత్వం నిర్దేశించిన కిలో రూ.8 ధరకు చాలా తక్కువ అని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పీఎల్‌ఆర్ ఫుడ్స్‌లో డైరెక్టర్లుగా ఉన్న పెద్దిరెడ్డి ఇందిర, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఇద్దరూ వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులేనన్నారు. వైసీపీ నాయకుడు ప్రకాష్ రెడ్డికి చెందిన సీజీఆర్ ఫుడ్స్ కూడా రైతులకు అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు. వైసీపీ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి, మామిడి రైతుల కష్టాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తూ, కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రచారం చేస్తున్నారని శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది 1.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి పల్ప్ ఎగుమతులు లేక మిగిలిపోవడం వల్ల మార్కెట్ ధరలు తగ్గాయని, అయినప్పటికీ ప్రభుత్వం కిలోకు రూ.8గా ధర నిర్ధారించి, దానికి అదనంగా రూ.4 చెల్లిస్తూ, మొత్తంగా కిలోకు రూ.12 చొప్పున రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుందని ఆయన వివరించారు. వైసీపీ నాయకులు కర్ణాటకలో మామిడి కిలో రూ.16కు కొనుగోలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి కర్ణాటకలో మండీల వద్ద కిలో రూ.2, ఫ్యాక్టరీల వద్ద రూ.4కే కొనుగోలు చేస్తున్నారని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ప్రభుత్వం కిలో రూ.8 కొనుగోలు ధరను నిర్ధారించి, అదనంగా రూ.4 చెల్లిస్తోందని ఆయన తెలిపారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

మామిడి రైతుల నష్టాలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మామిడి పల్ప్‌పై 12% జీఎస్టీని పూర్తిగా తొలగించాలని, పండ్ల రసాల ఆధారిత జ్యూస్‌లపై జీఎస్టీని 12% నుండి 5%కు తగ్గించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకురాకపోవడంతో రైతులు నష్టపోయారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని ఆయన వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్దతు ధర లేకపోవడం, సబ్సిడీలు అందకపోవడం వల్ల వేలాది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆయన గుర్తు చేశారు.

## వైసీపీ దిగజారుడుతనం

ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలను పీడించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు సిగ్గు, శరం లేకుండా తప్పుడు ప్రచారం చేస్తూ మామిడి రైతుల కోసం చిత్తూరు జిల్లాకు వెళ్తాననడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని శ్రీనివాసరెడ్డి విమర్శించారు. రైతుల పేరుతో రాజకీయం చేసి, గతంలో పొదిలిలో జరిగిన సంఘటనలను పునరావృతం చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో, వైసీపీ నాయకులు రైతులను మభ్యపెట్టి, కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు. గత వైసీపీ పాలనలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీలు, మద్దతు ధర, మార్కెట్ జోక్యం ద్వారా అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి రైతులకు అన్యాయం చేస్తున్నారని, ఈ పరిస్థితిని ప్రజలు గమనించి నిజాలను అర్థం చేసుకోవాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# టీడీపీని మరింత బలోపేతం చేద్దాం

- ఇందుకు కాపు నేతల ఐక్యత, సమన్వయం అవసరం
- రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ పిలుపు
- కాకినాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాపు నేతల సమావేశం
- ప్రత్యేక ఆహ్వానితుడు వంగవీటి రాధాకు గజమాలతో స్వాగతం




కాకినాడ (చైతన్యరథం): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు కాపు నాయకుల ఐక్యత, సమన్వయం అవసరమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు సూచించారు. సానా సతీష్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టీడీపీ కాపు నాయకుల సమావేశం శనివారం కాకినాడలో జరిగింది. తొలుత సానా సతీష్ ఆహ్వానం మేరకు విచ్చేసిన వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధాని ఘనంగా సన్మానించి, భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టీడీపీ కాపు నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సానా సతీష్ మాట్లాడుతూ నాయకులందరూ సమష్టిగా పనిచేసి ఉమ్మడి జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చారు. అలాగే, ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి పార్టీ నాయకులు కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అదే విధంగా కాపు సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యం, సంక్షేమం గురించి విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశంలో పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ రాజా, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, అమలాపురం టీడీపీ నాయకుడు గంధం పల్లంరాజు, తోట నవీన్, మొటుకూరి వెంకటేష్ (తుని), వాసిరెడ్డి యేసుదాసు (కాకినాడ రూరల్), ఆకుల రామకృష్ణ (కొత్తపేట), అల్లాడి శరత్ (అమలాపురం) చిక్కాల గణేష్ (అమలాపురం), రాయపురెడ్డి రాజా (ముమ్మిడివరం) ఎస్ఎన్ రాజా , మెట్ల రమణ బాబు, ఆరేటి ప్రకాష్, చింతపల్లి అర్జున్, ఆనంద్ న్యూటన్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పలువురు టీడీపీ కాపు నాయకులు పాల్గొన్నారు.

# పది కుటుంబాలకు మార్గదర్శిగా ఉంటా

## - మంత్రి సంధ్యారాణి ప్రకటన




సాలూరు (చైతన్యరథం): రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ 4 పథకంలో భాగంగా పది కుటుంబాలకు మార్గదర్శిగా నిలుస్తున్నట్లు ప్రకటించి జిల్లాలోనే మొట్టమొదటి వ్యక్తిగా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజక వర్గం కార్యాచరణ ప్రణాళికపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్య, ఆరోగ్యం, రవాణా, నీటి సరఫరా, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రంగాల వారీగా అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ బంగారు కుటుంబం – మార్గదర్శి కార్యక్రమాన్ని గొప్ప మనసుతో ఆలోచించి ముఖ్యమంత్రి చంద్రబాబు అమలులోకి తీసుకువచ్చారన్నారు. ఆగస్ట్ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శుల ఎంపిక లక్ష్యంగా పిలుపునిచ్చారని చెప్పారు. పేదరికం నుండి ఆయా కుటుంబాలను బయటకు తీసుకురావడం పీ–4 కార్యక్రమం లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల బాగు కోసం, ఆరోగ్య, ఆర్థిక సుస్థిరత కోసం ఇది ఎంతో దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్నవారు మార్గదర్శులుగా ఉండేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మార్గదర్శిగా ఉన్నవారు ధన సహాయం మాత్రమే చేయాల్సిన అవసరం లేదని, వారికి ఉండే విజ్ఞానాన్ని అందించడం, మంచి స్ఫూర్తి కల్పించడం, మంచి అవకాశాలు తెలియజేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి బంగారు కుటుంబాల ఉన్నతికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటన చేస్తూ నియోజకవర్గంలోని 10 కుటుంబాలకు స్వయంగా మార్గదర్శిగా ఉంటామని, వారి ఆర్థిక, మానసిక, సామాజిక అభివృద్ధికి పూర్తిగా కృషి చేస్తామన్నారు. నియోజక వర్గంలో ప్రతి మండలం నుండి రెండు కుటుంబాలు, సాలూరు మున్సిపాలిటీ నుండి రెండు కుటుంబాలకు మార్గదర్శిగా ఉంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- కొండపి నియోజకవర్గంలో కొత్త బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు
- అధికారులకు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశం



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): కొండపి నియోజకవర్గంలో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో విడివిడిగా మంత్రి డా.స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట కొత్తగా బోర్లు వేయించాలన్నారు. రామతీర్థం నుంచి మర్రిపూడి మండలంలోని పలు గ్రామాలకు తాగునీటి సరఫరాపై అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధానికి పెద్ద పీట వేయాలన్నారు. డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# వల్లభనేని వంశీ అనుచరుడి భూ కబ్జా

- న్యాయం చేయాలని బాధితుడి వినతి
- సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన జనం
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎంపీ కంభంపాటి



అమరావతి (చైతన్యరథం): గతంలో ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని గన్నవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు వింతా శంకర్ రెడ్డి ఆక్రమించుకున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని తన పొలంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగించాలని కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన పావులూరి సుబ్బారావు.. టీడీపీ నేతలకు అర్జీ ఇచ్చి విన్నవించుకున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి పలు సమస్యలపై ప్రజలు తరలివచ్చారు. వారి నుంచి రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహనరావుకు అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

కర్నూలు జిల్లా గోనెగండ్లకు చెందిన అచ్చుగట్ల ఖాజీ హుసేని విజ్ఞప్తి చేస్తూ.. తమకు పెద్దల ద్వారా సంక్రమించిన భూమిని వైసీపీ నాయకులు అల్లబండ ముక్తావలి, అల్లబండ బడేస్వామిలు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని..వారి నుండి తమ భూమిని విడిపించి తమకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం గ్రంథసిరి గ్రామానికి చెందిన పర్చూరి లింగారావు విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో కక్ష గట్టి తమ కుమారులపై అక్రమ కేసులు పెట్టారని ఫిర్యాదు చేశారు. గ్రామంలో జరిగిన సంఘటనలపై గుంటూరులో నివాసం ఉంటున్న తన కుమారులకు ఎటువంటి సంబంధం లేకపోయినా అక్రమ కేసులు పెట్టారని, వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.





తెనాలి మండలం అంగలకుదురు గ్రామానికి చెందిన బెజవాడ ప్రకాశ్ అనే వ్యక్తి తన కూతురిని లోబరుచుకొని తనను చంపాలని చూస్తున్నాడని.. కృష్ణా జిల్లా ఘంటసాల మండలానికి చెందిన ఓ తండ్రి వాపోయాడు. అతనిపై వెంటనే చర్యలు తీసుకొని తనకు ప్రాణహాని లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మన్యం జిల్లా కొమరాడ మండలం చంద్రపేట గ్రామానికి చెందిన గార గౌరీశంకరరావు విజ్ఞప్తి చేస్తూ.. అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై విక్రాంపురం, సీవివి గ్రామాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములకు రికార్డులు తారుమారు చేస్తూ భూ భకాసురులకు కట్టబెడుతున్నారని, దీనిపై ప్రత్యేక దరాప్తు చేపట్టి చర్యలుతీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

కర్నూలు జిల్లా గోనెగండ్లకు చెందిన చిన్నమాబు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో తమ భూమి కబ్జాకు గురైందని, కబ్జాపై వైసీపీ పాలనలో అధికారుల చుట్టూతిరిగినా పట్టించుకోలేదని, దయ చేసి తమ భూమిని కబ్జా నుండి విడిపించి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.

# నాలుగో రోజు టీడీపీ నేతల తొలి అడుగు

## ఇంటింటికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రచారం



విజయనగరం (చైతన్యరథం): మెంటాడ గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనకు తొలిఅడుగు 4.1" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొని, ప్రజల మధ్యలోకి వచ్చి అనేక ఇంటి మొరుగులు తడుస్తూ ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ప్రజల ఆరోగ్య, విద్య, పింఛన్లు, రేషన్ తదితర సమస్యలపై వారితో మాట్లాడారు. ముఖ్యంగా వర్షం కురుస్తున్నా కూడా కార్యాచరణను ఆపకుండా, ప్రజల వద్దకు చేరుకోవడంలో ఉత్సాహం చూపించారు. కూరగాయల షాపుల వద్దకు వెళ్లి, చిన్న వ్యాపారుల ఆర్థిక పరిస్థితులు, ఎదురవుతున్న కష్టాలను తెలుసుకొని, మార్కెట్ వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించారు. గ్రామంలోని ఇస్త్రీ బండి వద్ద పనిచేస్తున్న వారితో మాట్లాడి, వారి జీవనోపాధి, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

## సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

- గుమ్మలక్ష్మీపురంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే తోయక



కురుపాం (చైతన్యరథం): ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. శనివారం క్యాంప్ కార్యాలయమైన గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేశారు. అర్జీదారుల సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నావంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, నాయకులు వెంపటాపు భారతి, డి.వెంకటనాయుడు, పి.వెంకట్నాయుడు, లంకగోపాలం, బి.తమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రజాశ్రేయస్సు కోరే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయతీ మినుములూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే,పాడేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యతిథిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉచిత గ్యాస్ పథకంలో లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ప్రజలు విన్నవించారు. దానిపై స్పందిస్తూ స్వయానా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సంబంధిత గ్యాస్ గోడౌన్ ఏ.పి.ఓతో ఫోన్‌లో మాట్లాడగా లబ్ధిదారుల వేలిముద్రలు పడకపోవటం వల్ల డబ్బులు జమ కావటం లేదని వారం రోజులో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... గత తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడే మినుములూరు గ్రామం అభివృద్ధి జరిగిందని సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరిగాయని ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యమని అన్నారు.

అనంతరం పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబునాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు.



ఉండిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఏపీ ఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు



పెదనలో ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమం గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కాగిత



ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష దేవి



రాజానగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బొడ్డు వెంకటరమణ



మచిలీపట్నంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొనకళ్ల నారాయణరావు



పుట్టపర్తిలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పిఠాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్మ



రాజమండ్రిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న నేతలు



నిడదవోలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బూరుగుపల్లి శేషారావు



తాడేపల్లిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ నేతలు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్



కదిరిలో ప్రచారం చేపడుతున్న కందికుంట వెంకటప్రసాద్



నంద్యాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి, మంత్రి ఫరూఖ్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొండా ఉమామహేశ్వరరావు



ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



వేమూరులో మాజీమంత్రి నక్కా ఆనందబాబు ప్రచారం



ఒంగోలులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల



సత్తెనపల్లిలో మై టీడీపీ యాప్‌లో వివరాలు పొందుపరుస్తున్న ఎమ్మెల్యే కన్నా

# అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన

**• కూటమి ప్రభుత్వంలోనే ప్రజలందరికీ న్యాయం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, కూటమి అధికారం చేపట్టిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 6, 31వ డివిజన్లలో 4వ రోజు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా తదితరులతో కలిసి 6వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మజ్జి మణికంఠ, 31వ డివిజన్ ఇన్‌ఛార్జ్ చింతా జోగినాయుడు, మహిళా నాయకురాలు మాలే విజయలక్ష్మి తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్లు వైసీపీ చేసిన నిర్లక్ష్యం వల్ల ప్రజల సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఒక రేషన్ కార్డు కానీ, కొత్త పెన్షన్ కానీ మంజూరు కాలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. ఎన్నికల ముందు వైసీపీ వారు చట్టబద్దత లేని పట్టాలు ఇవ్వడం జరిగిందని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చట్టబద్దత కల్పించి అర్హులకు సెంటు కాకుండా రెండు సెంట్ల భూమి ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. నగరంలో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతోందన్నారు. నగరంలో ఓల్టేజీ సమస్య లేకుండా అవసరమైన మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయించడం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యలను అర్ధం చేసుకుంటూ వారి ఆలోచనలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి పరమేష్, కిలపర్తి నాగభూషణం, నందిగాని మురళీకృష్ణ, మీసాల నాగమణి, శనపతి సత్తిబాబు, వీరా రాము, పైలా రాంబాబు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎం.ఎ షరీఫ్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

నరసాపురం (చైతన్యరథం): మండలంలోని రాజుల్లంక, దర్బరేవు, మరియు తూర్పుతాళ్లు గ్రామాలలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనమండలి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ ఎం.ఎ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు హాజరై, ప్రజలతో ముఖాముఖిగా కలుసుకొని సుపరిపాలన లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాల విశేషాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం చర్యలు



తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం..!

**•పర్యాటకం, మత్స్యశాఖపై దృష్టిసారించాలి...! అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే జూలకంటి**




మాచర్ల (చైతన్యరథం): సర్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా అధికారులు పని చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం మాచర్ల పట్టణంలోని కేసీపీ అతిధి గృహంలో నియోజకవర్గ స్థాయి అధికారులలో నియోజకవర్గ అభివృద్ధి కార్యచరణ ప్రణాళికలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అలానే అభివృద్ధి విషయంలో పరిశ్రమల పాత్రపై శ్రీ, పరాశక్తి, కేసీపీ, చక్ర సిమెంట్స్ సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా పీ4 విధానంలో నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 13 వేల 285 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు ఆయన అధికారులు నివేదిక పేర్కొన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమాన్ని అందిస్తూనే... వారిని ఆర్ధికంగా ఎలా బలోపేతం చేయాలన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి సూచించారు.

**పర్యాటకం, మత్స్యశాఖల అభివృద్ధికి విస్తార అవకాశాలు**

పర్యాటకం, మత్స్యశాఖల అభివృద్ధికి విస్తారమైన అవకాశాలు మాచర్ల నియోజకవర్గంలో ఉందని ఎమ్మెల్యే జూలకంటి అధికారులకు వివరించారు. నాగార్జున సాగర్ పర్యటకంగా అభివృద్ధి చేస్తే.., రివర్ అండ్ లేక్ వివ్యూ ద్వారా ఆదాయాన్ని సముపార్జించవచ్చునన్నారు. బోటింగ్ రెస్టారెంట్లు నిర్మాణం, సాగర్ టూ శ్రీశైలం బోటింగ్ ప్రయాణం పునరుద్ధరణ, బుద్ధుని కొండ, అనుపు వంటి ప్రాంతాల్లో నూతనంగా రిసార్ట్స్ వంటివి నిర్మిస్తే.., ప్రభుత్వానికి రెట్టింపు ఆదాయం వస్తోందని వివరించారు. దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలానే మత్స్యశాఖ చొరవతో ఇక్కడే చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను, ఐస్ ప్లాంట్, పచ్చి చేపలను ఆరబెట్టుకునేందుకు డ్రై ప్లాట్ ఫామ్స్ వంటివి మత్స్యకారుల కోసం ఏర్పాటు చేయాలని కోరారు. టెంపుల్ టూరిజానికి ఎత్తిపోతల, మాచర్ల చెన్నకేశవ స్వామి, కారంపూడి వీర్ల దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన అవశ్యకతపై ప్రభుత్వానికి వివరించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసి ఇవ్వాలని కోరారు.

**ప్రకృతి వ్యవసాయం ఎందుకు దృష్టిసారించరు..?**

ప్రతి మండలంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసి రైతులను అవగాహనపర్చాలని వ్యవసాయశాఖ ఏడీఏ జగదీశ్వరరెడ్డికి ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. ఏడాది పొడవున ప్రతి సమావేశంలో మీకు ఈ విషయాన్ని గుర్తు చేస్తున్న ఎందుకు దానిపై కార్యచరణ మొదలు పెట్టడం లేదని ప్రశ్నించారు. రసాయనాలు, ఫెస్టిసైడ్స్ తో పంట నష్టపోతున్న రైతులను అవగాహన పర్చాల్సిన బాధ్యత మీపై లేదా..? అని అసంతృప్తి వ్యక్తం చేశారు. పంటమార్పిడి విధానం, సేంద్రియ వ్యవసాయంవైపు రైతుల దృష్టి-ని మరలించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, వ్యవసాయం శాఖ, మత్స్యశాఖ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**•రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతుసేవ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరు చేసే దిశగా రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా సుపరిపాలన అందించడం తోపాటుగా అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వేగాయమ్మ పేట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ 23.94 లక్షలతో నిర్మించిన రైతుసేవ కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం అదే గ్రామంలో ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులైన రూ 20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామంలో ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులైన రూ. 38 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుపరిపాలన పేరిట ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా అందించేందుకు ఈ భవనాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ మౌలిక వసతుల ను మెరుగు పరుస్తోందని ఆయన స్పష్టం చేశారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువై సుపరి పాలన అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భవాని సర్పంచ్ అంబటి తుకారం, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అదికారి పద్మజ్యోతి, మండల వ్యవసాయ అధికారి మణిదీప్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**పలువురికి మంత్రి సుభాష్ రూ. 55 వేలు సహాయం**

వేగాయమ్మ పేట గ్రామానికి చెందిన పలువురికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 55 వేలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. వేగాయమ్మ పేటకు చెందిన పల్లి శ్రీను, రవ్వ పెద్ద వెంకటరమణలకు ఇటీవల ప్రమాదవశాస్తూ కాళ్లు విరిగటంతో మంత్రి సుభాష్ రూ. 25 వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే వేగాయమ్మ పేటకు చెందిన పినికే ఉమా భర్త ఇటీవల మరణించడంతో ఆమె ఆర్థిక పరిస్థితి బాగోలేదు. విషయం తెలుసుకున్న మంత్రి సుభాష్ నిత్యవసర సరుకులు నిమిత్తం రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశారు. అదే గ్రామానికి చెందిన పిల్లి వెంకట లక్ష్మి తన కుమారుడు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు వెరసి మొత్తం రూ. 55 వేలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట : యార్లగడ్డ వెంకట్రావు



హనుమాన్‌జంక్షన్ (చైతన్యరథం): రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండల రంగన్నగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రావ్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏడాది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డ్వాక్రా మహిళలకు రూ. 28 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీని 13 నుంచి 11 శాతాన్ని తగ్గించటంతోపాటు స్త్రీ నిధి ద్వారా రూ. 4,500 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు, గంజాయి రవాణా అరికట్టేందుకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ. 15 వేల చొప్పున ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అందించినట్లు యార్లగడ్డ వివరించారు.

# సొంతశాఖ నుంచి ఆసుపత్రికి నిధులు కేటాయించలేని అసమర్థుల్ని భరించలేకే... ప్రజలు తిరస్కరించారు

**● వైద్యారోగ్య మంత్రిగా పనిచేసిన విడదల రజని ఆసుపత్రికి ఒక్క రూపాయి కేటాయించలేదు : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి వైద్యారోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన మాజీ అవినీతి మంత్రి స్థానిక 100 పడకల ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2014-19లో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ.15కోట్లు తప్ప, గతపాలకులు రూపాయి కేటాయించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి... ఎంపీ లావు కృష్ణదేవరాయలతో కలిసి శనివారం స్థానిక 100 పడకల ఆసుపత్రిలో రూ.10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, సమస్యలపై ఆరాతీశారు. రోగులను అడిగి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే.. ఎంపీలు అనంతరం విలేకరులతో మాట్లాడారు... చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పక్కన ఉండే పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన ఆసుపత్రిని గతపాలకులు పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి రూ.15కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ అవినీతి మంత్రి, సొంతశాఖ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతటి అసమర్థులు కనుకనే ప్రజలు వారిని తిరస్కరించి, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రత్తిపాటి చెప్పారు. వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరుచేసిందని, ఆ నిధులతో నేడు ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పనుల్ని త్వరితగతిన పూర్తిచేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు కీలకమైన ఆసుపత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు పెంచి, మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వంతో చర్చిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**రూ.10కోట్లతో రోగులకు అవసరమైన పరికరాలు.. మౌలిక వసతులు కల్పించనున్నాం : ఎంపీ లావు**

ఆసుపత్రిలోని పలు ప్రధాన విభాగాలకు అవసరమైన పలు పరికరాలు సమకూర్చడంతో పాటు, ఇతర మౌలికవసతుల కల్పనకు రూ.10కోట్లు వెచ్చించనున్నట్టు ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఆసుపత్రి పాత భవనంలో చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని, అవికూడా త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అడిగిన వెంటనే ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ నిధులు కేటాయించారని ఎంపీ స్పష్టం చేశారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు : మంత్రి సత్యకుమార్



విజయవాడ (చైతన్యరథం): వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు.

# అవ్వ ఎలా ఉన్నావ్.. పింఛన్ అందుతుందా ?

**●ఏడాది పాలన గురించి వివరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): "అవ్వ ఎలా ఉన్నావ్ నన్ను గుర్తుపట్టావా? ఈనెల పింఛన్ తీసుకున్నావా? ఆరోగ్యం బాగుంటుందా? సమయానికి మందులు వేసుకుంటున్నావా" అని ఓ వృద్ధురాలిని నగరంలోని 15వ వార్డుకు చెందిన ఓ వృద్ధురాలిని ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. "సుపరిపాలన మన ఎమ్మెల్యే -తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నసీర్ నగరంలోని 15 వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వృద్ధురాలని కుశల ప్రశ్నలు అడగ్గా "అయ్యా నజీర్ బాబు బాగున్నావా.. బాబు గారు వచ్చాక మా పింఛన్ రూ.4 వేలుకి పెంచారయ్య దీంతో మందులకి, నాకు ఇబ్బంది లేదు. ఆయన చల్లగా ఉండాల" అంటూ ఆ వృద్ధురాలు మనసారా ఆశీర్వదించింది. అనంతరం ఎమ్మెల్యే నసీర్ వార్డులో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వారికి వివరించారు. ప్రధానంగా సూపర్ సిక్స్ పథకాలను చెప్పిన మాట చెప్పిన విధంగా అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోడెద్దు గుర్రాక్లా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి వార్డులోనూ సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా వంటి సమస్యల పరిష్కారానికి వందల కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. 24 గంటలు ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని, ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని ఆయన హామీ ఇచ్చారు. అనారోగ్యం బారిన పడిన ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ2.5 కోట్లు అందించామని వెల్లడించారు. పీ-4 కార్యక్రమం ద్వారా నిరుపేదల కుటుంబాల జీవితాల్లో వెలుగులు తీసుకురాబోతున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందించామని, నాలుగేళ్లలో అభివృద్ధి స్పష్టం మహా యజ్ఞం పూర్తవుతుందని వెల్లడించారు.

# సామాజిక న్యాయం టీడీపీ ధ్యేయం : ఎమ్మెల్యే కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం అమలు చేయటంలో ఎప్పుడు ముందు వుంటుందని, తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగానే తిరువూరు నగరంలో 20 వార్డుల్లో, మూడు మండలాల్లో 55 గ్రామాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నుకోవటం జరిగిందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, నియోజకవర్గ అబ్జర్వర్ సుఖవాసి శ్రీనివాసరావు, సంస్థాగత ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు గన్నే ప్రసాద్ (అన్న)లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో తిరువూరు పట్టణ, తిరువూరు రూరల్ మండలం, గంపలగూడెం మండలం, విసన్నపేట మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్న వారి పేర్లు ప్రకటించారు. తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మల్లెల శ్రీనివాసరావు, తిరువూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా దుబ్బాక వెంకటేశ్వర్లు, గంపలగూడెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా మానికొండ రామకృష్ణ, విసన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రాయల సుబ్బారావులను ఎన్నుకొన్నట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా దాదాపు గత రెండు నెలలుగా తిరువూరు నియోజకవర్గస్థాయిలో నియోజకవర్గ అబ్జర్వర్ సుఖవాసి శ్రీనివాసరావు నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 96 గ్రామాల్లో గ్రామ కమిటీల కోసం సమావేశాలు నిర్వహించటం జరిగిందన్నారు.

# సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ కార్యక్రమాలను రూపొందించాల్సిన అవశ్యకతను నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమం డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలన ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టిబి ఇంటెన్సిఫైడ్ కాంపెయినింగ్ ప్రోగ్రాం పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ఎన్.టి.ఈ.పి.సిబ్బంది గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిశారు. ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో టిబి ఇంటెన్సిఫైడ్ కాంపెయినింగ్ ప్రోగ్రాంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం టీబీ రహిత దేశంగా చేయాలనే సంకల్పంతో ఉచిత చికిత్స అందిస్తుందన్నారు. వ్యాధిగ్రాస్తులు చికిత్స సమయంలో పని చేసుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఆరు నెలలు పాటు ఆరు వేల రూపాయలను టీబీ సోకిన వ్యక్తికి వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. టీబీ వ్యాధి గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని, ఈ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం వలన చాలామంది వ్యాధి బారినపడి ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రజల్లో వున్న అపోహలను తీసివేసి క్రమం తప్పకుండ టీబీ మందులు వాడితే టీబీ వ్యాధిని నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఈ.పి సిబ్బంది పి.పి.ఎమ్ కో-ఆర్డినేటర్ పి.లీలాకుమార్, టిడి హెల్త్ విజిటర్ ఎమ్.గంగాధర్, పి.పి.ఎస్.ఎ. ఫీల్డ్ కో-ఆర్డినేటర్ కె.సంజయ్ పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో మరో జాతీయ విద్యాసంస్థ

**రూ.300 కోట్లతో చవటపాలెంలో త్వరలో ఎన్సీఈఆర్టీ నిర్మాణం చంద్రబాబు సంక్షేమ పథకాల జాడ**

**మంత్రి లోకేష్‌ను ఘనంగా స్వాగతిస్తాం, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

సర్వేపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గానికి మరో జాతీయ స్థాయి విద్యా సంస్థ లభించిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సహకారంతో, రూ.300 కోట్ల వ్యయంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సంస్థను వెంకటాచలం మండలం చవటపాళెం పరిధిలో నిర్మించనున్నారన్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ఐదు జాతీయ సంస్థలు ఉండగా, మరో కీలక విద్యా సంస్థ స్థాపనతో సర్వేపల్లి అభివృద్ధి బాటలో మరో అడుగు పడిందన్నారు పారిశ్రామిక నిధుల వాడకం



ద్వారా ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలు సమకూరుస్తున్నామని తెలిపారు. "నా శక్తి మేరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నా" అని పేర్కొంటూ, రోడ్ల నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు, రూ.6.5 కోట్లు ఆర్ అండ్‌బీ రోడ్లకు, మరో రూ.6.5 కోట్లు పంచాయతీ రాజ్ రోడ్లకు మంజూరయ్యాయని వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం వీరంపల్లి పంచాయతీ పరిధిలో కొనసాగుతోందన్నారు. నాలుగు రోజులుగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. చంద్రబాబు పాలనలోని పింఛన్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టీడీపీ నేతలు వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధిని విస్మరించి, అక్రమార్జన, కక్షసాధింపుల పాలై రైతుల పొలాలను బీడు పెట్టించారని ఆరోపించారు. గిరిజన యువకుడిని ఉద్యోగం నుంచి తొలగించి రూ.5 లక్షలకు మరొకరికి ఇచ్చారని ఆరోపిస్తూ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక అతనికి తిరిగి ఉద్యోగం కల్పించామని తెలిపారు. ఆదివారం నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికేందుకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సన్నద్ధమవుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి అవకాశం వినియోగించుకుంటున్నామని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాకకు భారీ ఏర్పాట్లు

**- స్వయంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి విద్యాశాఖామంత్రి నారా లోకేష్ రానున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఈ క్రమంలో వీఆర్ హైస్కూల్లో ఏర్పాట్లను కూతురు షరణితో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. మంత్రి లోకేష్ రాక సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. పొరపాట్లు జరక్కుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, తల్లితండ్రులతో మంత్రి లోకేష్ ఇంటరాక్ట్ కానున్న నేపథ్యంలో స్కూల్ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అనీల్ గార్డెన్‌లో లోకేష్ బస ఏర్పాట్లు, కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను మంత్రి నారాయణ పరిశీలించారు.


ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, టౌన్ డీఎస్పీ సింధు ప్రియ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,ప్రిన్సిపాల్ వెంకట్రావ్, ఎంఈఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు .



## సుపరిపాలనకు కట్టుబడి ఉన్నాం

**కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో రాయవరం గ్రామం, పొదిలి మండలంలో



అన్నవరం గ్రామం, కొనకనమిట్ల మండలంలోని పెదారికట్ల గ్రామంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంచి బూత్ ఇన్చార్జిలతో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. గత వైసీపీ పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సాకారం చేస్తామని అన్నారు. టీడీపీ శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి**

కావలి, (చైతన్యరథం): మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందని ద్రాక్షాలా ఉన్న భూ పంపిణీకి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శ్రీకారం చుట్టి దగదర్తి మండలం వెలుపోడు గ్రామ ప్రజల కలను నెరవేర్చారు. శనివారం వెలుపోడు గ్రామంలో జరిగిన భూపంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ముందుగా దగదర్తి మండలం వెలుపోడు, తురిమర్ల గ్రామాలలో



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డోర్ టు డోర్ తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పేందుకు ఈ భూపంపిణీ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపదను సృష్టించుకుంటూ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. తాను నిరుపేద రైతు కుటుంబంలో జన్మించానని రైతులు, సామాన్య ప్రజలు పడే కష్టం తెలుసన్నారు. రైతులకు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం కలగకుండా కన్నుని కనుపాప ఎలా కాపాడుతుందో అలాగే కావలి ప్రజలను కాపు కాచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, రవి రెడ్డి, ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు, స్థానిక సర్పంచ్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




# సర్వేపల్లిలో వైసీపీకి మరో భారీ షాక్

**టీడీపీలో చేరిన సీనియర్ నాయకుడు, మన్నెమాల, ఆయన వెంట 150 కుటుంబాలు**

సర్వేపల్లి, (చైతన్యరథం): దాదాపు 150 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరిన మన్నెమాల సుధీర్ రెడ్డికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. సర్పంచ్‌తో పాటు పంచాయతీ వార్డు సభ్యులందరూ తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో గురువిందపూడి సర్పంచ్ మన్నెమాల సమత, నాయకులు మన్నెమాల శ్రీహరిరెడ్డి, దినేష్ రెడ్డి, శశిరెడ్డి, శ్యామ్ రెడ్డి, సందీప్ రెడ్డి, చేవూరు హొసూరయ్య, చేవూరు వంశీకృష్ణ, అంగిలక సుబ్బయ్య, మందల వేణు, రవి, చెంచయ్య, శీనయ్య, వెడిచర్ల మల్లికార్జున, గోను స్వామి, గుండుబోయిన మస్తానయ్య, దయాకర్, చిన్నబ్బయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ సుధీర్ రెడ్డి చాలా సౌమ్యుడు, వివాదాలకు దూరంగా ఉంటూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు. ఆయన వైసీపీలో ఉన్నప్పటికీ రైతులకు సంబంధించిన పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేశారన్నారు. 2019–24 మధ్య అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు చెలరేగిపోయి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. సర్వేపల్లి ప్రజానీకానికి నష్టం చేకూరే పని చేయనీయమన్నారు. అలాంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే ఊరుకోమన్నారు. రైతులు, పేదలకు అన్యాయం జరిగినా సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# కనిగిరి అభివృద్ధికి చిరునామా కావాలి

**ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, (చైతన్యరథం): వినూత్నమైన ఆలోచనలతో పరిశ్రమలు స్థాపించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని పరిశ్రమల అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అమరావతి గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్, డీజే లక్ష్మిలకు ట్యాబ్‌లు, బయోమెట్రిక్ మెషిన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, మంచి గుర్తింపు పొందాలన్నారు. కృషి, నిబద్ధత వల్లనే కనిగిరి నియోజకవర్గం రాష్ట్రంలో గుర్తింపు పొందుతోందన్నారు. సృజనాత్మక ఆలోచనలు తీసుకొచ్చి స్వయంసంపన్నులు కావాలన్నారు. కార్యక్రమంలో మెప్మా నుంచి పొట్లూరి శ్రీహరి, రమణమ్మ, పలువురు పాల్గొన్నారు.



## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**అధికారులకు ధర్మవరం కృతజ్ఞతలు**

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో47 డివిజన్ లో రావి చెట్టు సెంటర్, ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ లోవోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికుల ఫిర్యాదు మేరకు విద్యుత్ అధికారులు ఏడీ కిరణ్ కుమార్ దృష్టికి ధర్మవరం సుబ్బారావు తీసుకొచ్చారు. ఏఈ వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేశారు. ఎలక్ట్రిసిటీ అధికారులైన్ మాన్ తో ప్రత్యేకంగా ఈ పనులు పర్యవేక్షించిన డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కలవకుంట భాస్కర్, ఉపాధ్యక్షులు మదనం భేటీమునిశేఖర్, సిద్ధ కళాచారి, కంచి కృష్ణ, మదనంబేటి మణికుమార్, సునీల్ సింగ్ గౌడ్, యల్లాల మధు, మురళి రెడ్డి, పసుపులేటి పెంచలయ్య, ఆత్మగూరు వెంకటేశ్వర్లు, పడవల సుబ్బారావు, పడవల శశిధర్, అనిల్ కుమార్, స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

## ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె

కొత్త చెరువు, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో ఈ నెల 10 న ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి పర్యటనకు విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా కొత్తచెరువు ప్రభుత్వ బాలురు, బాలికల పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలను శనివారం జిల్లా



అధికారులతో కలిసి పరిశీలించారు. కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల డిగ్రీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా వేదిక ఏర్పాట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలను, ప్రహరీ గోడలను చక్కని రంగులతో అలంకారంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆర్డీఓ సువర్ణతో రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి సభా నిర్వహణ వేదిక ఏర్పాట్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి నిర్వహించే సమావేశ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో ముఖాముఖి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి సహ పంక్తి భోజనం చేసే స్థలాన్ని పరిశీలించారు.

## మాటిచ్చి మొహం చాటేసిన జగన్‌రెడ్డి

### మంత్రి సవిత ఎద్దేవా

సోమందేపల్లి, (చైతన్యరథం) కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని మంత్రి సవిత అన్నారు. సోమందేపల్లి మండలం మాగే చెరువు లో 'తొలి అడుగు' నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. వైసీపీ హయాంలో 'అమ్మ ఒడి' ఇంట్లో ఇద్దరు పిల్లలకు ఇస్తామని మాటతప్పి ఒక్కరికే ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకునే నాయకుడు చంద్రబాబు నాయుడని మంత్రి అన్నారు. 'తల్లికి వందనం' అమలుతో అక్కాచెల్లమ్మల మొహల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

### మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల, (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు విమర్శించారు. సీఎం చంద్రబాబుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు. నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఫరూక్, నరసానాయుడు కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అధికారులకు సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సంజామలలో సుపరిపాలనలో తొలిఅడుగు

### పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

సంజామల, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





సంజామల మండలం పేరుసోముల గ్రామంలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఇంటింటికీ తిరిగి గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసిన ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని అన్నారు. సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పేరుసోముల గ్రామానికి విచ్చేసిన మంత్రికి ఘనస్వాగతం పలికిన గ్రామ ప్రజలు, సంజామల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి. సురేష్ రెడ్డి, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## సుపరిపాలనే సీఎం చంద్రబాబు ధ్యేయం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం పాలన అనే కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు అనుహ్యంగా 90 సంవత్సరాల వృద్ధురాలు చక్రమ్మ ఉల్లాసంగా డ్యాన్స్ చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేయి పట్టుకొని నేను సైతం అంటూ ఇంటింటి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా స్థానికులతో కలసి తిరిగారు. ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ పుల్లప్ప, నాగరాజు, మహేష్, రాచు వారిపల్లి సర్పంచ్ వెంకటప్ప మాజీ సర్పంచ్ నారాయణస్వామి, కృష్ణ, కేశవ టీడీపీ మండల కన్వీనర్లు మైలే శంకర్ శెట్టి వారి జయ చంద్ర, గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి, గంగాధర్, గంగాధర్ నాయుడు, సురేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డుకు రూ. పది లక్షలు, కమ్యూనిటీ భవనానికి రూ. పది లక్షలు

### మంజూరుచేసిన ఎంపీ బీకే పార్థసారథి, వెంట ఎమ్మెల్యే ఎమ్మెస్

మడకశిర, (చైతన్యరథం): నియోజకవర్గం మడకశిర రూరల్ మండలం చీపులేటి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి పాల్గొన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి సీసీ రోడ్డు కు. 10.లక్షలు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి. 10.నిధులుమంజూరు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తకు మంత్రి సబిత పరామర్శ

పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబం సభ్యులు అంజనప్ప కుమారుడు రవీంద్ర ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి షాక్‌కు గురయ్యారు. చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకొంటు ఉండగా మంత్రి సవితమ్మ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు. అండగా ఉంటామని వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందచేశారు.



## ఆత్మకూరులో బుడ్డా రాజశేఖరరెడ్డి పర్యటన

ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరు మండలం ముస్తేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

### కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్

కదిరి, (చైతన్యరథం): సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని కదిరి మున్సిపల్ 29వ వార్డు లో నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, చైర్మెన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చైతన్యరథం

# అమెరికా వాణిజ్య ఒప్పందంపై భారత్ తుది దశ చర్చలు

### శుంకాలపై ఒప్పందం కుదిరేవేళ.. రాహుల్ ఎగతాళి



మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా ఆధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 80 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పియూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు.

అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జూలై 9న ముగియనున్నది. ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగి ఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్ రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశం కావడంతో వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా, భారత్ మధ్య ఈనెల 3లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### బౌద్ధమత గురువు ఎంపికపై అన్యుల జోక్యం ఉండదు

# చైనాకు దలైలామా సంకేతం



టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని. ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. జూలై 6న తన 30వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్ధనలు నిర్వహించారు. అందులోభాగంగా దలైలామా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తూ మరో 30–40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 30 ఏళ్లు నిండటంతో 13వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని, దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని ఇటీవల ఆయన తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో బేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన లామా 1988లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పండయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన ఆధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# సీఎం ఫడణవీస్ వల్లే మళ్లీ కలిశాం

### ఇక ఎప్పటికీ కలిసే పోరాడతాం - 20 ఏళ్ల తరువాత ఒకే వేదికపై ఠాక్రే సోదరులు



ఠాక్రే సోదరులు మళ్లీ వార్తల్లో నిలిచారు. విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ శనివారం ముంబయి వేదికగా "వాయిస్ ఆఫ్ మరాఠీ" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతుందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.

# ఆ రైతే ముఖ్యమంత్రి

- మడిలోకి దిగి.. చదును చేసి
- నాట్లు వేసిన ఉత్తరాఖండ్ అధినేత



తన నారుమడిలోకి దిగి, పొలాన్ని చదును చేసి, వరినాట్లు వేశారు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ రామి ఉత్తరాఖండ్‌లోని నాగ్లా తరై గ్రామంలోని తన పంట పొలంలో దిగి, కూలీలతో కలిసి కొద్దిసేపు పని చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలను సీఎం తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. వ్యవసాయ క్షేత్రంలో పనిచేయడం ద్వారా రైతుల కృషి, త్యాగం, అంకితభావాన్ని స్వయంగా తెలుసుకున్నాను. మరోసారి పాత రోజులు గుర్తుకువచ్చాయి. ఈ రైతులు.. మన ఆర్థికవ్యవస్థకు వెన్నెముక మాత్రమే కాదు.. భావితరాలకు మన సంస్కృతిని అందించే వారధులు" అని రాసుకొచ్చారు. హుడ్కియా బాల్ అనే సంప్రదాయాన్ని పాటిస్తూ.. అందులో భాగంగా భూమి, నీరు, మేఘాలకు పూజలు చేశారు.

## అదుపు తప్పిన వాహనం..

# ఐదు బస్సుల ఢీ

- గాయపడిన అమర్నాథ్ యాత్రికులు
- పహల్గాం సమీపంలో ఘటన

అమర్నాథ్ యాత్రికులు వెళ్తున్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందరికోట్ వద్ద వాహనాలు నిలిపి ఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు చెప్పారు. జూలై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమయింది కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు బాలాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే "నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్టం చేసినట్లు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# ఆ దారుల్లో టోల్ చార్జీల తగ్గింపు

### *తాజాగా నిబంధనలను సవరించిన కేంద్రం*

టోల్ ఛార్జీల లెక్కింపు నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పు సొరంగ మార్గాలు, వంతెనలు, ఫ్లైఓవర్లు ఉన్న రహదారుల్లో టోల్ ఫీజు సగానికి తగ్గేందుకు అవకాశం ఉంది. ఇది వాహనదారుల ప్రయాణ ఖర్చులను తగ్గించనుంది. 2008 నాటి జాతీయ రహదారుల ఫీజు నిబంధనల కింద టోల్ ప్లాజాల్లో యూజర్ ఛార్జీలు నిర్ణయించారు. ఈ నిబంధనల్ని కేంద్రం సవరించింది. తాజా నిబంధనల ప్రకారం సొరంగాలు, వంతెనలు వగైరా నిర్మాణాలు ఉన్న జాతీయ రహదారిలో టోల్ ఫీజు లెక్క వేయడానికి కొత్త పద్ధతిని సూచించారు. సవరించిన నిబంధన ప్రకారం. రహదారిపై ఉన్న నిర్మాణ పొడవును పదితో హెచ్చించి దాన్ని జాతీయ రహదారి సెక్షన్ పొడవుతో కలుపుతారు. అందులోంచి నిర్మాణ పొడవును తీసివేస్తారు, అలాగే జాతీయ రహదారి సెక్షన్ పొడవును ఐదుతో హెచ్చిస్తారు. ఈ రెండు సమీకరణాల ద్వారా లభించిన సమాధానాల్లో ఏది సంఖ్యాపరంగా తక్కువైతే దాని ప్రాతిపదికన టోల్ ఫీజు లెక్కిస్తారని ఈ నెల 2న ప్రకటించిన ఒక నోటిఫికేషన్ వెల్లడించింది. ఈ కొత్త పద్ధతి కారణంగా టోల్ ఫీజు ఆయా మార్గాల్లో గణనీయంగా తగ్గిపోతుందని జాతీయ రహదారుల విభాగం అధికారి ఒకరు తెలిపారు.

# ఆయనంతే...

# మనుషుల్ని చంపుతూనే ఉంటాడు!

## - పుతిన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికీ రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈరోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు.

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్టు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్యమార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్ పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

# మళ్లీ.. విరుచుకుపడిన రష్యా

## ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడి - యుద్ధం ఆపే ప్రసక్తే లేదన్న పుతిన్

ఉక్రెయిన్‌లోని కీవ్ సహా 13 ప్రదేశాలు లక్ష్యంగా భారీగా క్షిపణులు, డ్రోన్లతో శుక్రవారం రష్యా అతి పెద్ద వైమానిక దాడికి పాల్పడింది. ఈ దాడిలో 23మంది గాయపడ్డారు. తాజా దాడుల్లో కీవ్‌లోని పోలండ్ దౌత్య కార్యాలయం దెబ్బతిన్నట్టు ఉక్రెయిన్ వెల్లడించింది. పలు నివాస భవనాలు సైతం ధ్వంసమైనట్టు తెలిపింది. రష్యా 11 క్షిపణులను, 550 డ్రోన్లను తమపై ప్రయోగించిందని ఉక్రెయిన్ పేర్కొంది. వీటిలో 270 డ్రోన్లను, 2 క్షిపణులను కూల్చివేసినట్టు వెల్లడించింది.

**నిషేధిత రసాయన ఆయుధాలతో దాడి**

ఉక్రెయిన్‌పై రష్యా నిషేధిత రసాయన ఆయుధాలను ప్రయోగించినట్టు నెదర్లాండ్స్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ వెల్లడించింది. కీవ్ సైనికులను ఉక్కిరిబిక్కిరి చేసి చంపేందుకు మాస్కో వీటిని ఉపయోగిస్తోందని డచ్ రక్షణ మంత్రి రూబెన్ పేర్కొన్నారు. ఈ రసాయన ఆయుధాల కారణంగా ఉక్రెయిన్‌లో ముగ్గురు మరణించారని, దాదాపు 2,500మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్యశాఖ అధికారుల నివేదిక తెలిపిందన్నారు. రష్యా ఈ రసాయన ఆయుధాలను విపరీతంగా ఉపయోగించడం ఇతర దేశాలకు హానికరమేనని చెప్పారు. ఈక్రమంలో ఆ దేశంపై పలు ఆంక్షలు విధించాలన్నారు. దీనిపై రష్యా రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. తాము ఎలాంటి రసాయన ఆయుధాలను ఉపయోగించలేదని స్పష్టంచేసింది.

**యుద్ధంఆపే ప్రసక్తే లేదు: పుతిన్**

ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టంచేశారు. గురువారం ట్రంప్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన పుతిన్ కాల్పుల విరమణకు రష్యా సిద్ధంగా లేదని



తేల్చిచెప్పారు. క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉష్కోవ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "ఇరువురు నాయకులు యుద్ధం గురించి చర్చించుకున్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా, పుతిన్ తిరస్కరించారు" అని ఉష్కోవ్ తెలిపారు. మరోవైపు.. పుతిన్‌తో జరిగిన ఫోన్ సంభాషణపై ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. "ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని పుతిన్ ఆపేలా లేరు. ఈ విషయంలో ఆయనపట్ల నేను తీవ్ర నిరాశ చెందాను" అని ట్రంప్ పేర్కొన్నారు.

# బిగ్ బ్యూటిఫుల్‌పై ట్రంప్ సంతకం

## చట్టంగా మారిన అధ్యక్షుడి కలల బిల్లు

అమెరికా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. దీంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. రిపబ్లికన్ సభ్యులు, అధికారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ బిల్లుపై ఆయన సంతకం చేశారు. పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణల కోసం ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుపై ఇటీవల సెనెట్‌లో సుదీర్ఘ చర్చ సాగింది.



ముగ్గురు రిపబ్లికన్లు వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ 51-50 తేడాతో అక్కడ ఆమోదం లభించింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ టై బ్రేకర్‌గా మారి బిల్లును గట్టెక్కించారు. అనంతరం ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ అనంతరం జరిగిన ఓటింగులో బిల్లుకు అనుకూలంగా 218, వ్యతిరేకంగా 214 ఓట్లు వచ్చాయి. ప్రతినిధుల సభలో బిల్లును ఇద్దరు రిపబ్లికన్లు వ్యతిరేకించారు.

ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రజలెప్పుడూ ఇంత సంతోషంగా ఉన్నట్టు గతంలో తానెప్పుడూ చూడలేదన్నారు. ఈ చట్టంతో అందరికీ లబ్ధి జరుగుతుందన్నారు. సాయుధ బలగాలనుంచి మొదలు రోజూవారీ కార్మికుల వరకు కొత్త చట్టం మద్దతుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్‌కు, సెనెట్ మెజారిటీ లీడర్ జాన్ థునెకు ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు. అమెరికా చరిత్రలోనే తమ ప్రభుత్వం అతి పెద్ద పన్నుకోత, వ్యయకోత, సరిహద్దు భద్రతలో అతి పెద్ద పెట్టుబడి సాధించిందని పేర్కొన్నారు. ఉత్సవంలా నిర్వహించిన కార్యక్రమానికి భారీఎత్తున ట్రంప్ మద్దతుదారులు, మిత్రపక్షాలు, మిలిటరీ కుటుంబాలు, వైట్ హౌస్ సిబ్బంది తరలివచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల ఇరాన్ అణుకేంద్రాలపై దాడి చేసిన అమెరికా స్టెల్త్ బాంబర్లు, ఫైటర్ జెట్లు గగనతలంలో చక్కర్లు కొట్టాయి. ప్రభుత్వ వ్యయాన్ని తీవ్రంగా తగ్గించడం, వలస చట్టాలను అమలు చేయడానికి కావాల్సిన కఠినమైన కొత్త విధానాలకు నిధులు సమకూర్చడం, పలు పన్ను కోతలను శాశ్వతం చేయడం వంటివి ఈ చట్టంలో ఉన్నాయి. అయితే లక్షలాది మంది అమెరికన్లు ఈ చట్టంతో ఆరోగ్య బీమా కోల్పోతారని విశ్లేషకులు భావిస్తున్నారు.



# భయంతో దూకేశారు!

**- స్పెయిన్‌లో విమాన ఘటన**

**- టేకాఫ్ సమయంలో ఫైర్ అలెర్ట్**

**- బెదిరిపోయిన ప్యాసింజర్లు**

ఓ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలోనే ఫైర్ అలర్ట్ రావడం కలకలం రేపింది. దాంతో అందులోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో పరుగులు తీస్తూ ఎమర్జెన్సీ ద్వారాల్లో బయటకు దిగే ప్రయత్నం చేశారు. కొందరు విమానం రెక్కపైనుంచి కిందికి దూకేశారు. ఈ క్రమంలో పలువురికి గాయాలైన ఘటన స్పెయిన్‌లో చోటుచేసుకుంది. స్పెయిన్‌లోని పాల్మా డె మేయర్క విమానాశ్రయం నుంచి ర్యాన్‌ఎయిర్కు చెందిన బోయింగ్ 737 విమానం మాంచెస్టర్ వెళ్లేందుకు సిద్ధమైంది. టేకాఫ్ సమయంలోనే అందులో ఫైర్ అలర్ట్ వచ్చింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక, పోలీసు బృందాలు.. ప్రయాణికులను అత్యవసర ద్వారాల ద్వారా బయటకు పంపే చర్యలు చేపట్టాయి. అదే సమయంలో కొందరు ప్రయాణికులు మాత్రం రెక్కలపై నుంచి కిందికి దూకారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉందని విమాన సిబ్బంది చెబుతున్నప్పటికీ భయంతో కిందకు దూకేయడంతో దాదాపు 18మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఓ మీడియా సంస్థ షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. ఈ వ్యవహారంపై సదరు విమానయాన సంస్థ స్పందించింది. ఫైర్ అలర్ట్ వచ్చిన వెంటనే స్పందించి ప్రయాణికులను టెర్మినల్స్ తరలించామని తెలిపింది. అయితే, ఎటువంటి ప్రమాదం లేనప్పటికీ తప్పిదంతో అగ్ని ప్రమాద హెచ్చరిక లైట్ వెలిగిందని, దాంతో టేకాఫ్ నిలిపివేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చింది.

# టెక్సాస్‌ను ముంచెత్తిన వరద

**- 24మంది దుర్మరణం**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటివరకు 24మంది మృతి చెందినట్టు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీతీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపును వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25మంది బాలికలు గల్లంతైనట్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# గిల్ మరో సెంచరీ
# పట్టు బిగించిన భారత్




**- రెండో టెస్ట్‌లో విజయం దిశగా టీమిండియా**
**- ఇంగ్లాండ్ ముందు 608 పరుగుల భారీ లక్ష్యం**
**- ఆరంభంలోనే ప్రత్యర్థి వెన్ను విరిచిన ఆకాశ్‌దీప్, సిరాజ్**
**- నాలుగోరోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ స్కోరు 72/3**

ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్ట్‌పై టీమిండియా పూర్తి పట్టు బిగించింది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన భారత్ ఇంగ్లండ్ ముందు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఈ లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ తడబడుతోంది. నాలుగోరోజు శనివారం ఆట ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి కష్టాల సుడిలో ఎదురీదుతోంది. భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ ఆరంభంలోనే ఇంగ్లాండ్ వెన్ను విరిచారు. జాక్ క్రాలీ (0)ని మహ్మద్ సిరాజ్ ఔట్ చేయగా, దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన బెన్ డకెట్ (25, 15 బంతుల్లో) ఆకాశ్‌దీప్ వేసిన అద్భుతమైన బంతికి క్లీన్ బౌల్డయ్యాడు. క్రీజులో నిలదొక్కుకునేందుకు ప్రయత్నించిన జో రూట్ (6, 16 బంతుల్లో)ను కూడా ఆకాశ్‌దీప్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నాలుగోరోజు చివరికి క్రీజులో హారీ బ్రూక్ (15, ఓలీ పోప్ (24 ఉన్నారు.

రెండో ఇన్నింగ్స్‌లో 64/1తో నాలుగోరోజు ఆటను ఆరంభించిన భారత్ 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 180 కలుపుకొని 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ముందు ఉంచింది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో అలరించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సత్తా చాటాడు. మరో భారీ శతకం సాధించాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో గిల్‌కు ఇది మూడో సెంచరీ. తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులకు ఆలౌట్ అయిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 427 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఎంతో ఓర్పు, సంయమనంతో చూడ చక్కని ఇన్నింగ్స్ ఆడిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం వేగంగా పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా (69), రిషభ్ పంత్ (65), కేఎల్ రాహుల్ (55) హాఫ్ సెంచరీలు సాధించారు. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉండడంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంది. తొలి టెస్ట్‌లో చేసిన పొరపాటును ఈ టెస్ట్‌లో చేయకూడదని నిర్ణయించుకుని స్కోరుబోర్డు మీద ఎక్కువ పరుగులు ఉంచేందుకు ప్రయత్నించింది.

కరుణ్ నాయర్ (26) మరోసారి విఫలమయ్యాడు. ఆట మొదలైన 10 ఓవర్లలోపే కరుణ్ ఔటయ్యాడు. కార్స్ బౌలింగ్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన అతను అదే ఓవర్లో వికెట్ కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. నిలకడగా ఆడిన రాహుల్ 78 బంతుల్లో అర్ధ శతకం అందుకున్నాడు. అయితే, కాసేపటికే జోష్ టంగ్ బౌలింగ్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన రిషబ్ పంత్ దూకుడుగా ఆడాడు. అతడికి అదృష్టం కూడా కలిసి వచ్చింది. పంత్ రెండుసార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. 10, 31 పరుగుల వద్ద అతడిచ్చిన క్యాచ్‌లను ఇంగ్లాండ్ ఫీల్డర్లు అందుకోలేకపోయారు. రిషబ్ పంత్ (65: 58 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు) క్రీజులో ఉన్నంతసేపు అలరించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (161: 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్సులు) మరోసారి చెలరేగి ఆడాడు. గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) చేసిన సంగతి తెలిసిందే. రవీంద్ర జడేజా (69 నాటౌట్: 118 బంతుల్లో), వాషింగ్టన్ సుందర్ (12 నాటౌట్) పరుగులు చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 2, షోయబ్ బషీర్ 2, బ్రైడన్ కార్స్, రూట్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 587 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

**రికార్డుల గిల్**

తాజా సెంచరీతో గిల్ పలు రికార్డులు నెలకొల్పాడు. సునీల్ గవాస్కర్ (వెస్టిండీస్‌పై 1971లో) తర్వాత ఒకే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ, సెంచరీ చేసిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మొత్తంమీద ఈ ఘనత సాధించిన తొమ్మిదో బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. అంతేకాకుండా గవాస్కర్ (344)ను అధిగమించి ఒకే మ్యాచ్‌లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లి తర్వాత కెప్టెన్‌గా తన మొదటి రెండు టెస్టుల్లో మూడు సెంచరీలు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు.

## ఒక్క పరుగుతో గెలిచిన శాన్‌ఫ్రాన్సిస్కో

**- మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీ**

అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో (ఎంఎల్‌సీ-2025) నరాలు తెగే ఉత్కంఠభరిత పోరు జరిగింది. చివరి బంతి వరకు ఇరు జట్ల మధ్య విజయం దోబూచులాడిన మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్‌పై శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కో 20 ఓవర్లలో 148/6 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో టెక్సాస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 147 పరుగులకే పరిమితమైంది. డొనొవన్ ఫెర్రీరా (39), సాయితేజ ముక్కామల (34), శుభమ్ రంజనె (28) రాణించినా జట్టును గెలిపించలేకపోయారు. మోసిన్ (11లి) చివర్లో దూకుడుగా ఆడిన ఫలితం లేకుండాపోయింది. ఆఖరి ఓవర్లో 13 పరుగులు అవసరం కాగా.. శాన్ ఫ్రాన్సిస్కో బౌలర్ బార్ట్ లెట్ 11 పరుగులే ఇచ్చాడు. చివరి బంతికి రెండు పరుగులు అవసరమైన క్రమంలో కాల్విన్ (2) రనౌట్ కావడంతో ఒక్క పరుగు మాత్రమే వచ్చింది. శాన్ ఫ్రాన్సిస్కో బౌలర్లలో బ్రాడీ కౌచ్ 2, రొమారియో షెఫర్డ్ 2.. హసన్ ఖాన్, కరీమా గోరె చెరో వికెట్ తీశారు. ఇప్పుడీ విజయంతో శాన్ ఫ్రాన్సిస్కో (14) అగ్రస్థానం పదిలం చేసుకుంది.

**అదరగొట్టిన షార్ట్..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శాన్ ఫ్రాన్సిస్కోకు శుభారంభం దక్కలేదు. 19 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఆ సమయంలో ఓపెనర్, కెప్టెన్ మాథ్యూ షార్ట్ (80: 63 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. అతడికి తోడుగా హసన్ ఖాన్ (40: 25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్ లు) విజృంభించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులు జోడించారు. అనంతరం రొమారియో షెఫర్డ్ (13), హమ్మద్ అజామ్ (8లి)తో కలిసి షార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి పెవిలియను చేరాడు. టెక్సాస్ బౌలర్లలో స్థాయినిస్ 3.. మోసిన్, అకీల్, బర్గర్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీశారు.

## సియాటెల్ ఆర్కాట్‌కు మరో ఓటమి

**వాషింగ్టన్ ఫ్రీడమ్ ఘన విజయం - మేజర్ లీగ్ క్రికెట్**



మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ-2025) టోర్నీలో సియాటెల్ ఆర్కాట్‌కు మరో ఓటమి ఎదురైంది. ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకోవాల్సిన సమయంలో వాషింగ్టన్ ఫ్రీడమ్ చేతిలో ఘోర పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన సియాటెల్ 17.4 ఓవర్లలో 82 పరుగులకే ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో వాషింగ్టన్ 9.2 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 86 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. రచిన్ రవీంద్ర (32), ముక్తార్ అహ్మద్ (36లి) రాణించారు. సియాటెల్ బౌలర్లలో సికందర్ రజా, జస్దీప్ సింగ్ చెరో వికెట్ తీశారు. ఈ విజయంతో వాషింగ్టన్ టాప్ -2లోకి దూసుకొచ్చింది. శాన్ ఫ్రాన్సిస్కో (14 పాయింట్లు, 1,527 నెట్ రన్‌రేట్), వాషింగ్టన్ (14 పాయింట్లు, 0.284 నెట్ రన్‌రేట్), టెక్సాస్ సూపర్ కింగ్స్ (12) ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. నాలుగో స్థాన్ కోసం సియాటెల్ (6), ఎంఐ న్యూయార్క్ (4), లాస్ ఏంజెలెస్ (2) పోటీ పడుతున్నాయి.

వాషింగ్టన్ బౌలర్ల విజృంభణ..

టాస్ గెలిచిన వాషింగ్టన్ ఫ్రీడమ్ తొలుత బౌలింగ్ తీసుకోవటంతో బ్యాటింగ్‌కు దిగిన సియాటెల్‌కు షాక్ మీద షాక్ లు తగిలాయి. తొలి బంతికే ఓపెనర్ షయాన్ జహంగీర్ డకౌట్ అయి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ స్టీవెన్ టేలర్ (1)తోపాటు ఆరోన్ జోన్స్ (5), సికందర్ రజా (8) ఘోరంగా విఫలమయ్యారు. ఒకేఒక్క బ్యాటర్ మాత్రమే రెండంకెల స్కోరు చేయడం గమనార్హం. టాప్ స్కోరర్ కూడా అతడే, డేంజరస్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ (48) చివరి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు. లేకపోతే సియాటెల్ పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. వాషింగ్టన్ బౌలర్లు సౌరభ్ నేత్రావాల్కర్ (3/13), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (3/12), జాక్ ఎడ్వర్డ్స్ (3/19), రచిన్ రవీంద్ర (1/0) దెబ్బకు సియాటెల్ బ్యాటింగ్ ఆర్డర్ కకావికలమైంది.

## సినిమాల్లోకి సురేష్ రైనా



టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నాడు. క్రికెట్ నేపథ్యంలో రానున్న తమిళ చిత్రంతో అరంగేట్రం చేయనున్నాడు. దీనికి లోగాన్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ నైట్ స్టోరీస్ నిర్మాణసంస్థ కింద శ్రవణకుమార్ నిర్మిస్తున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో రైనా సినీ రంగ ప్రవేశం గురించి డీకేఎస్ అధికారికంగా ప్రకటించింది. చెన్నై క్రికెట్ అభిమానులు మిస్టర్ ఐపీఎల్, చిన్న తలాగా పిల్చుకునే రైనా.. చెన్నై సూపర్ కింగ్స్‌కు చాలా సంవత్సరాలు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. దాంతో అతడికి తమిళనాడుతో ప్రత్యేక అనుబంధం ఉంది. శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో క్రికెటర్ శివమ్ దూబె.. నిర్మాణసంస్థ, లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న రైనా.. ఈ ఈవెంట్లో వర్చువల్గా పాల్గొన్నాడు.


ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమా రంగంలో తమ ప్రతిభ చాటుకున్న సంగతి తెలిసిందే. 2022లో విక్రమ్ హీరోగా వచ్చిన చిత్రం కోబ్రాలో ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్‌పోల్ అధికారి పాత్రలో కనిపించాడు. ఫ్రెండ్ షిప్ చిత్రంలో కన్నడ నటుడు అర్జున్‌తో కలిసి హర్భజన్ సింగ్ అలరించిన సంగతి తెలిసిందే. స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఇప్పటికే బాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రముఖ కథానాయికలు సోనాక్షి సిన్హా, హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రల్లో నటించిన డబుల్ ఎక్స్‌లో ధావన్ అతిథి పాత్రలో దర్శనమిచ్చాడు.

చైతన్య రథం సినిమా
ఆదివారం 6 జూలై 2025 16

నగర శివార్లలో

## సామూహిక హత్యలు?

ఆర్కే సాగర్ ప్రధాన పాత్రలో రాఘవ్ ఓంకార్ శశిధర్ తెరకెక్కించిన చిత్రం 'ది 100'. రమేశ్ కరుటూరి, వెంకీ పూషడపు, జె. తారక్‌రామ్ సంయుక్తంగా నిర్మించారు. మిషా నారంగ్ కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం ట్రైలర్ విడుదలైంది. నగర శివార్లలో సామూహిక హత్యలు జరగడం.. పోలీసుల విచారణలో వారంతా రౌడీ షీటర్లని తేలడం.. తదితర ఆసక్తికర సన్నివేశాలతో ప్రచార చిత్రం సాగింది. మరి ఇంతకీ ఆ హత్యల వెనుక ఉన్నది ఎవరు? ఎందుకు చేశారు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## ఎఫ్1 సీక్వెల్స్‌లో నటించాలని ఉంది



నటుడిగానే కాకుండా రేసర్, షూటర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయకుడు అజిత్. తమిళంలో ఆయన నటించిన ప్రతి చిత్రం తెలుగులోనూ విడుదలవుతుంది. తాజాగా తన రేసింగ్ టీంతో కలిసి సాహసాలు చేస్తున్న అజిత్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. హాలీవుడ్ రేసింగ్ యాక్షన్ మూవీస్ 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' తరహా చిత్రాల్లో నటించాలని ఉందని తన మనసులోని కోరికను బయటపెట్టారు. "బ్రాడ్ పిట్ 'ఎఫ్1: ది మూవీ' లో నటించారు. అజిత్‌ను '24హెచ్ సిరీస్' తరహా మూవీలో చూడొచ్చా? అని యాంకర్ అడగ్గా, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, ఎఫ్1 సీక్వెల్ చిత్రాల్లో నటించాలని నాకూ ఉంది. సాధారణంగా నా సినిమాల్లో నేనే స్వయంగా స్టంట్స్, రేసింగ్ సీక్వెన్స్ చేస్తా. అవకాశం ఉంటే కచ్చితంగా అలాంటి మూవీ చేస్తా' అని అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. రేసింగ్ నేపథ్యంలో సాగే కథలు హాలీవుడ్‌లో ఎక్కువగా వస్తుంటాయి. భారత్‌లోనూ ఈ తరహా మూవీస్‌ను ప్రయత్నించినా పెద్దగా వర్కవుట్ కాలేదు. మరి ఇప్పుడు అజిత్ కోరిక ఎవరైనా దర్శకుడు స్క్రిప్ట్ వస్తారేమో చూడాలి. స్వతహాగా అజిత్ రేసర్ కావడం, బైక్ స్టంట్స్ డూప్ లేకుండా చేయడం వంటివి కలిసొచ్చే అంశాలు.

## ఘాటి.. మళ్లీ వాయిదా



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమెను తిరిగి వెండితెరపై చూడాలని ఆశించిన ప్రేక్షకులకు మళ్లీ ఎదురుచూపులే మిగిలాయి. ఆమె ప్రధానపాత్రలో నటిస్తోన్న 'ఘాటి' సినిమా మరోసారి వాయిదా పడింది. సుమారు వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్టు టీమ్ నేడు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "సినిమా ఒక జీవనదిలాంటిది.. అది ప్రవహిస్తుంటుంది. 'ఘాటి' కేవలం సినిమా మాత్రమే కాదు. ఇది ఒక ప్రతిధ్వని.. ఒక అడవి గాలి.. మట్టినుండి పుట్టిన కథ. ప్రతి ఫ్రేమును మీకు అద్భుతంగా అందించాలనే ఉద్దేశంతో ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం. ఈ నిరీక్షణ మీకు ఎప్పటికీ గుర్తుండిపోయే, మధురమైన అనుభూతిని అందిస్తుందని మేము నమ్ముతున్నాం. ఈ ప్రయాణంలో మీరు మాపై చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు" అని టీమ్ పేర్కొంది. 2023లో విడుదలైన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నటిస్తోన్న చిత్రమిది. కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రంగా ఇది సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. 'వేదం' తర్వాత అనుష్క – క్రిష్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిదే కావడం విశేషం. యాక్షన్ క్రైమ్ డ్రామాగా సినిమా రూపొందుతోంది. విక్రమ్ ప్రభు, రమ్యకృష్ణ, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. అనుష్కతో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఇటీవల విక్రమ్ ప్రభు స్పందించారు. ఈ సినిమా కోసం తాను 8 కిలోల బరువు తగ్గానని చెప్పారు. అనుష్కతో కలిసి వర్క్ చేయడం ఎంతో సరదాగా ఉందన్నారు. ఆమెనుంచి నటనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు.

## సెకెండ్ వార్‌కి రెడీ అయిపోండి..!



అటు ఉత్తరాది ప్రేక్షకులతోపాటు ఇటు దక్షిణాది సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రాన్ని యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. దీని తెలుగు రైట్స్‌ను ఎవరు సొంతం చేసుకున్నారనే విషయం కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చర్చ నడిచింది. తాజాగా దీనిపై క్లారిటీ ఇస్తూ నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. 'సితార ఎంటర్టైన్మెంట్స్' బ్యానర్‌పై 'వార్ 2' విడుదల కానున్నట్లు తెలిపారు. "నాకెంతో ఇష్టమైన తారక్ సినిమాతో మళ్లీ మీ ముందుకురావడం ఆనందంగా ఉంది. ఆయన నటించిన రెండు సినిమాలు 'అరవింద సమేత వీర రాఘవ', 'దేవర'.. మా బ్యానర్స్‌పై విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హృతిక్ కోసం సమయం ఆసన్నమైంది. అభిమానులంతా సిద్ధంగా ఉండండి. 'వార్ 2'లో మీరు ఇంతకుముందెన్నడూ చూడని కొత్త ఎన్టీఆర్‌ను చూడనున్నారు. ఆగస్టు 14న సంబరాలు చేసుకుందాం"అంటూ ఓ వీడియోను పంచుకున్నారు. 'వార్ 2'ను ప్రపంచవ్యాప్తంగా 7,500స్క్రీన్లలో రిలీజ్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. యశ్‌రాజ్ స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధానపాత్రల్లో నటించారు. కియారా అద్వానీ కథానాయిక. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఢీ అంటే ఢీ అన్నట్టుగా తలపడే సన్నివేశాలు, యాక్షన్‌హంగామా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అయ్యో రామ..

సుహాస్, మాళవిక మనోజ్ జంటగా రామ్ గోదాల తెరకెక్కిస్తున్న చిత్రం 'ఓ భామ అయ్యో రామా'. రొమాంటిక్ ఎంటర్టైనర్‌గా జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్రబృందం పంచుకుంది. ట్రైలర్‌లో దర్శకుడు హరీశ్‌శంకర్, మారుతి కనిపించి అందరిలో ఆసక్తి పెంచారు. ఒకవైపు నవ్వులు పూయిస్తూనే మరోవైపు ఎమోషనల్‌గా ఉన్న ఈ ట్రైలర్‌ను ఎంజాయ్ చేయొచ్చు.



## రూ.1600 కోట్లతో రామాయణ కథ

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న 'రామాయణ' సినిమాకు సంబంధించి గ్లింప్స్ తాజాగా విడుదలైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటినుంచి ఇది భారీస్థాయిలో రానుందని వార్తలు వస్తూనే ఉన్నాయి. గ్లింప్స్ విడుదలైన తర్వాత ఆ వార్తల జోరు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తాజాగా బాలీవుడ్ మీడియాలో ఈ సినిమా రెండు భాగాల బడ్జెట్‌ను వివరిస్తూ కొన్ని కథనాలు వచ్చాయి. సినిమా బడ్జెట్ రూ.1600 కోట్లని.. మొదటి భాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని సమాచారం. దీనికోసం మేకర్స్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించారట. మొదటి భాగం కోసం ఎక్కువ సెట్స్ వేస్తారని.. అందుకే పార్ట్2 కంటే దాని బడ్జెట్ ఎక్కువని హిందీ మీడియా తెలిపింది. రెండో భాగంలో కేవలం యాక్షన్ సన్నివేశాలు మాత్రమే మిగిలి ఉంటుందట. 'మల్హోత్రా టీమ్ ఈ సినిమాను ఎంతో భారీగా ప్లాన్ చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ముఖ్యంగా నేటితరానికి రామాయణాన్ని అందించాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. తన పెట్టుబడులు మొత్తం తిరిగి పొందగలరని లాభాలను కూడా ఆర్జించగలమని నమ్మకంగా ఉంది. విజువల్ వండర్‌గా ఇది రానుంది' అని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ బడ్జెట్ నిజమైతే అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా 'రామాయణ' చరిత్ర సృష్టిస్తుంది. రెండు భాగాలుగా రానున్న సినిమా మొదటి పార్ట్ షూటింగ్ పూర్తయింది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్టు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

